తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రాంత: జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
8 నవంబర్ 2026
పేజీలు - 12



అక్రమ గంజాయి రవాణా కేసులో
ఇద్దరు నిందితుల అరెస్ట్

ధర్మసాగర్ నవంబర్ 7 (జనం సాక్షి) : ధర్మసాగర్ మండల్ రాంపూర్ లో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను ధర్మసాగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ధర్మసాగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని రాంపూర్‌లోని మడేలయ్య దేవాలయ ప్రాంతంలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరి యువకులను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు వారి వద్ద నుండి 1,145 గ్రాముల పొడి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు నిందితులు మధ్యప్రదేశ్ రాష్ట్రం నుండి గంజాయిని తీసుకుని వచ్చి రాంపూర్ పరిసర ప్రాంతాల్లో అమ్ముతున్నారు అని తెలిసి నిందితులను అరెస్టు చేశారు నిందితులు గుగులోతు అఖిల్ (24) నల్లబెల్లి జితిన్ (22) వారి నుండి రెండు మొబైల్ ఫోన్లు, బైక్ స్వాధీనం చేసుకున్నారు.

గొల్లబుద్ధారం హత్య కేసులో
భార్య, ప్రియుడు అరెస్ట్

24 గంటల్లోనే కేసును ఛేదించిన భూపాలపల్లి పోలీసులు..

- అక్రమ సంబంధమే హత్యకు కారణమని డీఎస్పీ వెల్లడి..

వార్త మెయిన్ 3లో

పాకాల సరస్సులో బలవన్మరణం

తల్లి ఇద్దరు కూతుర్లతో దూకి ఆత్మహత్య

- దంపతుల మధ్య మనస్పర్ధలే కారణమా!
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన డీసీపీ అంకిత్ కుమార్



ఖానాపురం, నర్సంపేట, నవంబర్ 6 (జనం సాక్షి): వరంగల్ జిల్లా ఖానాపురం మండలం పాకాల సరస్సులో విషాద ఘటన చోటుచేసుకుంది. వివాహిత మహిళ తనపిల్లల తో కలిసి సరస్సులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జరిగింది. శనివారం పాకాల సరస్సులో తల్లి తన ఇద్దరు కూతుర్లతో సరస్సులో దూకి ఆత్మహత్యకు పాల్పడడంతో ఈ ప్రాంతంలో విషాద సంఘటన చోటు చేసుకున్నది ఈ సందర్భంగా. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామానికి చెందిన ఈరెల్లి మమత అదే గ్రామానికి చెందిన ఈరెల్లి సుమన్ కులాంతర వివాహం చేసుకున్నట్లు సమాచారం. వీరికి ఇద్దరు ఆడపిల్లలు జన్మించారు. అయితే తాజాగా భర్త సుమన్ మరో మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. ఈ దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నట్లు. ఈ వారం రోజుల క్రితం గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ కూడా నిర్వహించినట్లు తెలిసింది.అయినప్పటికీ కుటుంబ కలహాలు సద్దుమణగక పోవడంతో మనస్తాపానికి గురైన మమత తన ఇద్దరు పిల్లలతో కలిసి శనివారం ఉదయం పాకాల సరస్సుకు చేరుకుంది. టికెట్ తీసుకుని బోటింగ్ వైపుగా వెళ్ళారు. అక్కడే ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమిక సమాచారం. కాగా మమత స్వగ్రామమైన ఎలుకుర్తి హవేలీ నుంచి పాకాల సరస్సు సుమారు 35 దూరంలో ఉంది. ఆమె అక్కడికి ఎప్పుడు, ఎలా చేరుకుంది..? అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. సమాచారం అందుకున్న ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, దుగ్గొండి సీఐ శంకరయ్య, ఖానాపురం ఎస్ఐ రామ్మోహన్ సిబ్బందితో కలిసి ఘటనాస్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. సరస్సు నుండి మృతదేహాలను బయటకు తీసి పంచనామా జరిపి కేస్ దర్యాప్తు చేస్తున్నారు.



దండారీ గుస్సాడీ వేడుకల్లో
ఎమ్మెల్యే కోవ లక్ష్మి సందడి

- ఏత్మాసూర్ దేవతకు ప్రత్యేక పూజలు..
- మహిళలతో కలిసి రేలా రేలా నృత్యం



జైనూర్, నవంబర్ 7(జనం సాక్షి) : ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక దండారీ – గుస్సాడీ పండుగ అని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని పట్నాపూర్ గ్రామంలో నిర్వహించిన దండారీ వేడుకల్లో శనివారం ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు, ఆదివాసీ మహిళలు సంప్రదాయ పద్ధతిలో పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ఏత్మాసూర్ దేవతకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గుస్సాడీలకు పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి ఎమ్మెల్యే కోవ లక్ష్మి 'రేలా రేలా' పాటలకు సంప్రదాయ నృత్యం చేస్తూ సందడి చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఆదివాసీలకు దండారీ, దీపావళి పండుగలు ఎంతో విశిష్టమైనవని పేర్కొన్నారు. తాతముత్తాతల కాలం నుంచి వస్తున్న ఈ ప్రాచీన సంస్కృతి, కళలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామ పటేల్ పూసం హను మంతరావు, స్థానిక సర్పంచ్ కందారే లక్ష్మీ బాలాజీ, మాజీ గ్రంథాలయ, చైర్మన్ కనక యాదవ్ రావ్,,లింగు బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు, ఇంతియాజ్ లాల, టిఆర్ఎస్ నాయకుడు, పూసం మారు, అత్రం సుదర్శన్, సిడం, మానుకు నాయకులు, పాల్గొన్నారు.



భూపాలపల్లిని అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం..

- - మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..
- - 43 అభివృద్ధి పనులకు రూ.3.67 కోట్ల నిధులు.. కౌన్సిల్ ఆమోదం..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): భూపాలపల్లి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని, అభివృద్ధి పనుల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. శనివారం భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య అధ్యక్షతన నిర్వహించిన సాధారణ కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరయ్యారు. ఈ సమావేశంలో పట్టణ పరిధిలో 43 అభివృద్ధి పనుల నిర్వహణకు రూ. 3.67 కోట్ల నిధుల మిగతా 13లో..

నవాబ్‌పేటలో ముమ్మరంగా 'కార్డన్ అండ్ సెర్చ్'

25 ద్విచక్ర వాహనాలకు జరిమానా, 5 లీటర్ల గుడుంబా స్వాధీనం

రోడ్డు ప్రమాద బాధితులను కాపాడితే రూ. 25,000 ప్రోత్సాహకం: సీఐ వై. సతీష్



చిట్యాల, నవంబర్ 07(జనం సాక్షి): మండల కేంద్రంలోని నవాబ్‌పేట గ్రామంలో శనివారం ఉదయం పోలీసులు ఆకస్మికంగా 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్ నిర్వహించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా చిట్యాల సీఐ వై. సతీష్ నేతృత్వంలో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని 25 ద్విచక్ర వాహనాలకు పోలీసులు జరిమానా విధించారు. గ్రామానికి చెందిన అనగాని విజయ అనే మహిళ వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని, ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పోచంపల్లి సతీష్ తెలిపారు.

గోల్డెన్ అవర్ అత్యంత ముఖ్యం:

అనంతరం గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో సీఐ వై. సతీష్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ప్రమాదం జరిగిన మొదటి గంట (గోల్డెన్ అవర్) ఎంతో కీలకమని, బాధితులకు తక్షణ ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి చేరిస్తే ప్రాణాలు కాపాడవచ్చని సూచించారు. ప్రమాదాల్లో గాయపడిన వారిని సకాలంలో చేర్పించిన వారికి 'పీఎం రాహత్' పథకం ద్వారా ప్రభుత్వం రూ. 25,000 నగదు ప్రోత్సాహకం అందిస్తుందని వివరించారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాలో ఆధారాల్లేని, విద్వేషపూరిత పోస్టులు పెట్టవద్దని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలు, గంజాయి, గుడుంబాకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మొగుళ్లపల్లి ఎస్సై ఎం. సురేష్, చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్, ఎస్సై-2 ఓంపాల్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక విద్యార్థుల ప్రతిభకు వరంగల్ సీపీ ప్రోత్సాహం

హ్యాండ్‌మేడ్ వస్తువుల కొనుగోలు చేసిన శ్వేత



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (జనం సాక్షి) : హనుమకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన ప్రత్యేక విద్యార్థులు, కేంద్రం వ్యవస్థాపకురాలు రామలీల, ఈసీ సభ్యుడు కల్యాణ్‌తో కలిసి హనుమకొండ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్ మండలంలోని స్టాల్‌ను సందర్శించి, ప్రత్యేక విద్యార్థులు స్వయంగా తయారుచేసిన హ్యాండ్‌మేడ్ వస్తువులను కొనుగోలు చేశారు. విద్యార్థుల సృజనాత్మకత, నైపుణ్యాలను అభినందిస్తూ వారిని ప్రోత్సహించారు. ప్రత్యేక విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని పేర్కొన్నారు. అనంతరం ప్రత్యేక విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి, దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ, వారి ప్రతిభను ప్రోత్సహించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) రాయల ప్రభాకర్ రావు, ఎ ఆర్ అడిషనల్ డీసీపీ సురేష్, ఆర్ఐ (అడ్మిన్) సర్జన్ రాజ్, వెల్ఫేర్ ఆర్ఐ సతీష్, ఆర్ఐ శ్రీధర్ , మల్లికాంబ మనోవికాస కేంద్రం సిబ్బంది మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

యువకులకు గొర్రెల ఫామ్‌ల ఏర్పాటుకు ప్రభుత్వ సబ్సిడీ రుణాలు ఇవ్వాలి

జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు



తొర్రూరు/నెల్లికుదురు, అక్టోబర్ 07(జనం సాక్షి):గొర్రెలు, మేకల పెంపకం దారుల కుటుంబాలలో నిరుద్యోగులుగా ఉన్న యువకులకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలు ఇచ్చి గొర్రెల ఫామ్స్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం కృషి చేయాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం రోజు నెల్లికుదురు మండల కేంద్రంలో జిఎంపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సంఘం గ్రామ ఉపసర్పంచ్ మంచాల వెంకన్న అధ్యక్షతన సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జి ఎం పి ఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ పాల్గొని గొర్ల కాపర్ల పరిస్థితి, అక్కడ ఉన్న కుటుంబాల ఆర్థిక, సామాజిక , రాజకీయ పరిస్థితిని గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. గ్రామంలో యాదవుల కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని అందులో ఉన్న యువత డిగ్రీలు, పీజీలు చేసి ప్రభుత్వ ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా ఉన్నారు. వారికి ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం లేకపోవడంతో గ్రామంలో ఏదో ఒక పని చేసి జీవనం సాగిస్తున్నారని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెల పెంపకం వృత్తి, చేయాలంటే గ్రామంలో భూములు ఖాళీగా లేనటువంటి పరిస్థితి దానితోపాటు ,ప్రభుత్వ వైద్యం అందుబాటులో ఉండకపోవడం అలాంటి ఇబ్బందుల వల్ల యువకులు ఈ వృత్తి లోకి రావడానికి ఇవన్నీ అనుకూలంగా లేకపోవడం వల్ల రాలేకపోతున్నారు. ప్రభుత్వం నిరుద్యోగ యువకులకు ప్రత్యేకమైనటువంటి ట్రైనింగ్ ఇచ్చి ఫామ్ సిస్టం లో గొర్రెలు పెంచుకుంటే ఎలాంటి లాభాలు ఉంటాయో అవగాహన కల్పించి, దానితోపాటు ప్రభుత్వ సబ్సిడీ రుణాలు అందిస్తే యువతయులకు వచ్చేటువంటి అవకాశం ఉంటుందని వారి సందర్భంగా ప్రభుత్వానికి గుర్తు చేశారు. 50% సబ్సిడీతో గొర్రెల ఫామ్ లో ఏర్పాటుకు ప్రభుత్వం ప్రోత్సాహాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దాంతోపాటు పశు వైద్యం, గొర్రెలు మేకలకు ఇన్సూరెన్స్, కాపర్లకు ఎక్స్గ్రేసేలాంటి పథకాలను సమగ్రంగా అమలు చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఫామ్ సిస్టంలో గొర్ల పెంపుకునేందుకు సబ్సిడీ రుణాలను అందజేసి గొల్ల కురుమ యువతను ఆర్థిక హార్దిక రంగాల్లోకి ముందుకు వచ్చేలా కృషి చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మంచాల హరీష్, కావాటి యాకయ్య, బంతిపట్ల ఉప్పలయ్య, మంచాల రాశీమల్లు, వెంకన్న ,గుండెబోయిన యాకయ్య ,మంచాల అశోక్, యాకయ్య, గుండెబోయిన సతీష్ ,మంచాల శ్రీశైలం, అశోక్ ప్రవీణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ నాయకునికి ఘనంగా నివాళులర్పించిన మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్



తొర్రూరు,నవంబర్ 7 (జనం సాక్షి): తొర్రూరు మండలం కంటాయపాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు బొల్లికొండ నాగరాజు గారు మరణించిన విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ మాజీ మంత్రివర్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి స్వగృహానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన సేవలను, పార్టీ బలోపేతానికి అందించిన సహకారాన్ని గుర్తుచేసుకున్నారు. ఉద్యమ ప్రస్థానంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని పేర్కొంటూ, వారి మరణం పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మండల మాజీ కార్యదర్శి నల్లవాస ప్రమోద్, గ్రామ ఇన్‌చార్జ్ కుర్ర శ్రీనివాస్ గౌడ్, బి ఆర్ ఎస్ యువజన నాయకులు రామగిరి భాస్కరాచారి, గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ గడ్డ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను

ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (జనం సాక్షి) :హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య పెద్దమ్మ గడ్డ యూపీహెచ్‌సీ నీ ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని ఫార్మసీ స్టోర్, మందుల నిల్వలు, వివిధ రికార్డులు మరియు రిజిస్టర్లను తనిఖీ చేశారు. మందుల నిల్వలు, వాటి పంపిణీ వివరాలను పరిశీలించి, రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా హెచ్‌పీ వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలని ఆదేశించారు. ముఖ్యంగా అర్హులైన బాలికలకు హెచ్‌పీవీ టీకాపై అవగాహన కల్పించి, టీకా కార్యక్రమంలో అందరి భాగస్వామ్యాన్ని పెంపొందించాలని సూచించారు.అనంతరం పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహిస్తున్న అవుట్‌రీచ్ ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని పరిశీలించి, టీకాల పంపిణీ, లబ్ధిదారుల హాజరు మరియు సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. అలాగే నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ కార్యక్రమానికి సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి, రక్తపోటు, మధుమేహం తదితర అసంక్రమిత వ్యాధుల గుర్తింపు, పరీక్షలు మరియు చికిత్సపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు.జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా, క్యాన్సర్ వ్యాధి నివారణకు ముందస్తు గుర్తింపు, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి ఎంతో ముఖ్యమని డాక్టర్ అప్పయ్య తెలిపారు. పొగాకు వినియోగం, ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని, సమతుల్య ఆహారం తీసుకోవడం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా క్యాన్సర్‌తో పాటు అనేక వ్యాధుల ముప్పును తగ్గించుకోవచ్చని ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు.

ఎస్సీ కార్పొరేషన్ పథకం ద్వారా లబ్ధిదారులకు పాడి గేదెల పంపిణీ



గీసుకొండ మండలం, నోవంబర్ 7, (జనం సాక్షి). కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎస్సీ కార్పొరేషన్ పథకం నిరుపేద కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు దోహదపడుతోందని నాయకులు తెలిపారు. శనివారం గీసుగొండ మండలం శాయంపేట(హ) గ్రామంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సహకారంతో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన రెండు పాడి గేదెలను లబ్ధిదారులు కొంగర మానస, ప్రణేష్‌లకు సంబంధించి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా పథకం ద్వారా లబ్ధిదారులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాడి శివ, గ్రామ సర్పంచ్ గాలి యాకయ్య, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జూల రమేష్, మాజీ ఎంపీటీసీ కాగిత బిక్షపతి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముంత ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి కొంగర హరీష్, వార్డు సభ్యుడు సుధమళ్ల పవన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్య ఉంటే పరిష్కరించి పనులు త్వరగా పూర్తి చేపిద్దాం

మండల అభివృద్ధి అధికారి నిశాంత్



మహా ముత్తారం నవంబర్ 7 (జనం సాక్షి) గ్రామాలలో అభివృద్ధి పట్ల సమస్య ఉంటే సమస్య పరిష్కార దిశగా అందరి సమన్వయంతో పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేద్దామని మండల అభివృద్ధి అధికారి నిశాంత్ తెలిపారు. శనివారం మండలంలోని నల్ల గుంట మీనాజీపేట మరియు గండి కామారం గ్రామాలను సందర్శించి నల్ల గుంట మీనాజీపేట గ్రామస్తులు వివిజి రామ్ జి పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల పనితీరును పరిశీలించి పనిలో వేగవంతం పెంచి పూర్తిచేయాలని ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శి ఉండాలని సూచించారు. వివో బిల్లింగ్ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కండి కామారం గ్రామపంచాయతీ పరిధిలో వి వో బిల్లింగ్ గ్రామ సర్పంచ్ గోస్కుల సత్యం ఆధ్వర్యంలో ముగ్గు పోసి ప్రారంభించారు. అతి త్వరగా పనులు మొదలుపెట్టి పనులు వేగవంతంగా నడిపించాలని గ్రామ సర్పంచ్ మరియు కార్యదర్శి చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మరియు టిఏలు పాల్గొన్నారు.

పేకాట స్థావారం పై పోలీసుల దాడి

ఆరుగురు పట్టివేత



నూగూర్ వెంకటాపురం నవంబర్ 7(జనం సాక్షి):- వెంకటాపురం మండలంలో శాంతినగర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై కె తిరుపతి రావు ఆధ్వర్యంలో దాడి నిర్వహించారు . ఎస్సై కె తిరుపతి రావు మాట్లాడుతూ మధ్యాహ్నం సమయంలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.వారి వద్ద నుండి రూ.6,050/- నగదును స్వాధీనం చేసుకున్నారు. ఏదో వ్యక్తి పరారీలో ఉన్నాడని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పేకాట, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక చేశారు.ఈ దాడి కార్యక్రమంలో ఎస్సై తిరుపతి రెడ్డి, వెంకటాపురం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత సహాయం పొందండి

మండల పారా లీగల్ వాలంటర్ మంగళపల్లి శ్రీనివాస్



మొగుళ్ళ పల్లి (జనం సాక్షి నవంబర్ 07):- న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మొగుళ్ళపల్లి పారాలీగల్ వాలంటీర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా నవంబర్ 9 తేది న నేషనల్ లీగల్ సర్వీసెస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొగుళ్ళపల్లి గ్రామంలోఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడుతూ సమాజంలోని నిరుపేదలకు, అణగారిన వర్గాల వారికి కాజ, కా, దీజ, మైనార్టీ వర్గాల వారికి, 3లక్షల లోపు ఆదాయం ఉన్న వారికి ఉచిత న్యాయం అందించడమే న్యాయ సేవాధికార సంస్థ ఉద్దేశ్యం అని అన్నారు. వివిధ కేసుల్లో ఉన్న వ్యక్తులు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకుని, వారి విలువైన సమయాన్ని ఆదా చేసుకుని, సమస్యలను పరిష్కరించుకోవచ్చని, ఉచిత న్యాయం సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 15100 లో సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి నుంచి టేకుమట్ల మండల కేంద్రంలో బస్సు సౌకర్యం కల్పించాలి

సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ డిమాండ్



టేకుమట్ల నవంబర్ 07 జనంసాక్షి టేకుమట్ల : భూపాలపల్లి జిల్లా కేంద్రం నుంచి టేకుమట్ల మండల కేంద్రానికి నిత్యం బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఐ ఎంఎల్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూపాలపల్లి జిల్లా కేంద్రం నుంచి టేకుమట్ల మండలానికి వెళ్లే ప్రజలు సరైన రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, కూలీలు, మహిళలు వివిధ పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు ప్రైవేట్ వాహనాలపై ఆధారపడాల్సి వస్తోందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, ఇతర అవసరాల కోసం జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రజలకు బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల సమయం, డబ్బు వృథా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి భూపాలపల్లి నుంచి టేకుమట్ల మండల కేంద్రానికి ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా అవసరాలను గుర్తించి అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని టేకుమట్ల మండల ప్రజలకు నిత్యం బస్సు సౌకర్యం అందుబాటులోకి తీసుకురావాలని మారపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు.

వెలుగు జిలుగుల దీపావళి...! నేడు దీపావళి పర్వదిన వేడుకలు



చెన్నారావుపేట, నవంబర్ 7 (జనం సాక్షి): చెడుపై మంచిని సాధించిన విజయానికి గుర్తుగా ప్రతి యేటా దీపావళి పండుగను జరుపుకుంటారు. ఆనందోత్సాహాల నడుమ అందరూ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా దీపావళి వేడుకలను మహా సంబరంగా నిర్వహిస్తారు. నేడు ఆదివారం దీపావళి, హారతులు, లక్ష్మీ పూజలు, నోములను జరుపుకునేందుకు గ్రామాల్లోని ప్రజలు సిద్ధమయ్యారు. దీపం జ్ఞానానికి ప్రత్యేకంగా భావిస్తారు. ఏ శుభకార్యం జరిగిన జ్యోతి ప్రజ్వలన చేయడంతోనే మొదలవుతుంది. దీప కాంతిని త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు ప్రతికలుగా కొలుస్తారు. దీపం సాక్షాత్తు లక్ష్మీదేవి దీపావళి నాడు జగత్తునంతటిని కాంతిమయం చేస్తుంది. చతుర్దశి మొదలు మూడు రోజులు మనోహరమైన దీపాలను ఇంటిముంగిట, దేవాలయాల్లో, మఠాలల్లో, ప్రాకారాలలో, గోశాల, వీధుల వెంబడి వెలగించాలని శాస్త్రాలు చెబుతున్నాయి. దీపావళి అంటే దీపాల వరుసగా చెప్పుకోవచ్చు. దీపావళికి శోభనిచ్చే విధంగా టపాసుల అమ్మకాలు, నోరూరించే మిఠాయిలు, దుకాణాలను విద్యుత్ దీపాల కాంతులతో వెలగిపోయే విధంగా ముస్తాబు చేస్తుంటారు. దీపావళి పండుగ మన రాష్ట్రంతో పాటు వివిధ రాష్ట్రాల్లో కూడా ఎంతో ఆనందంగా జరుపుకుంటారు. దక్షిణ భారతదేశంలో బలి చక్రవర్తిని అణచిన మహావిష్ణువు విజయంగా కొందరు నరకాసుర వధ చేసి శ్రీకృష్ణ విజయంగా పండుగను జరుపుకుంటారు. కేరళ రాష్ట్రంలో బలి చక్రవర్తిని జయించిన విజయోత్సవంగా, తమిళనాడులో తెల్లవారుజామున లేచి నరక చతుర్దశి ఘనంగా జరుపుకుంటారు. అదేవిధంగా కర్ణాటకలో మూడు రోజులపాటు పండుగ జరుపుకుంటే రాజస్థాన్ లో ధన్ తేరాస్ గా జరుపుకుంటారు. మహిళలు ఆరోజు నగలను నదిలో శుభ్రం చేసి లక్ష్మీదేవిగా పూజిస్తారు. అన్ని రకాల వంటలు పిల్లికి నైవేద్యంగా పెడతారు. గుజరాత్ లో పిండి వంటలతో లక్ష్మీదేవికి పూజలు చేస్తారు. మహారాష్ట్రలో లక్ష్మీ పూజ, గణేష్ పూజ జరుపుతారు. మార్వాడీలు దీపావళి రోజు నుంచే కొత్త ఖాతాలు ప్రారంభిస్తారు. ఉత్తర భారత దేశంలో మహాలక్ష్మికి దక్షిణాదిలోని కేరళలో పాతాళం నుంచి బలి మహారాజు భూమిపైకి వచ్చి దర్శనమిస్తాడని భావిస్తారు. దీపావళి పండుగ అంటే ఎన్నెన్నో కథలు ఉన్నాయి. తండ్రి ఆజ్ఞ ప్రకారం శ్రీరాముడు 14 సంవత్సరాలు అరణ్యవాసానికి వెళ్తాడు. అక్కడ లంకాధిపతి రావణుడు రాముడు లేని సమయం చూసి సీతమ్మవారిని ఎత్తుకుపోయి లంకలో బంధిస్తాడు. అది తెలుసుకున్న రాముడు వానర సైన్యంతో వెళ్లి రావణాసురుడుని ఓడించి సీతమ్మను తీసుకువస్తాడు. అరణ్యవాసం పూర్తి కావడంతో అయోధ్య నగరానికి తిరిగి వచ్చిన సందర్భంలో నగర ప్రజలు సంతోషంగా తమ ఇళ్లలో దీపాలు వెలగించి టపాసులు కాల్చి ఆనందం వ్యక్తం చేస్తారు. అలా దీపావళి పుట్టిందని పురాణాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే చిరకాలం జీవించాలనే ఆశతో అమృతం కోసం దేవతలు రాక్షసులు కలసి పాల సముద్రాన్ని చిలుకుతుంటారు. అమృతం కంటే ముందుగా సముద్రం నుంచి లక్ష్మీదేవి ఉద్భవిస్తుంది. అమ్మవారు జన్మించిన ఈరోజు ఇంటి నిండా దీపాలు వెలదీస్తే లక్ష్మీదేవి అనుగ్రహంతో సిరి సంపదలు లభిస్తాయని ప్రజల విశ్వాసం. మరో కథలో వ్యాపార యుగంలో రాక్షసుడు వరగర్వంతో ముల్లోకాల దేవతలను, ప్రజలను ముప్పు తిప్పలు పెడతాడు. అతడి ఆగడాలను శ్రీకృష్ణుడు రంగంలోకి దిగి నరకాసురున్ని వధిస్తాడు. దాంతో ప్రజలు సంతోషంగా దీపాలను వెలిగించి పండగల జరుపుకుంటారనేది మరో కథనం. పాండవులు కౌరవులతో జూదమాడి ఓడిపోవడంతో 12



సంవత్సరాల అరణ్యవాసం, ఏడాది అజ్ఞాతవాసానికి వెళ్లాల్సి వస్తుంది. సుదీర్ఘకాలం తర్వాత పాండవులు తిరిగి రాజ్యానికి చేరుకోవడంతో ప్రజలు సంతోషంగా దీపాలు వెలిగించి స్వాగతం పలుకుతారు. ఇదే దీపావళి అయిందని మరికొందరి నమ్మకం. ఇలా రకరకాల కథలు దీపావళి పండుగ రోజు చెబుతుంటారు. దీపావళి ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుంది. నోములు, వ్రతాలతో సందడిగా కనిపిస్తుంది. దీపావళి రోజున గృహాల్లో వ్యాపార సముదాయాల్లో లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. దీపావళి కంటే వారం రోజుల ముందు నుండే తమ దుకాణాలు, వ్యాపార సంస్థలు, ఇళ్లలో శుభ్రత కార్యక్రమాలు చేపడతారు. తమ వ్యాపారాలకు ఉపయోగించే పనిముట్లు, ఖాతా పుస్తకాలు లక్ష్మీదేవి దగ్గర ఉంచి ప్రత్యేక పూజలు జరుపుతారు. మరోవైపు ఇళ్లలో దీపాలంకరణలు, బొమ్మల కొలువులు, పువ్వుల అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. దీపావళి దగ్గరికి వస్తుందనగానే మహిళలు అత్యంత ఉత్సాహంగా ఇంటిని ప్రత్యేకంగా అలంకరించుకోవడానికి బొమ్మల కొలువుల కోసం సిద్ధమవుతారు. మార్కెట్లోకి వివిధ రకాల ఆకృతులతో ఉన్న ప్రమిదలు అమ్మకానికి వస్తాయి.

దీపావళికి ప్రమిదలు సిద్ధం...

దీపావళి పండుగ వేడుకలకు వివిధ రకాల ప్రమిదలు మార్కెట్లో సిద్ధంగా ఉన్నాయి. దేవతలతో లక్ష్మీ, గణేషుడు, ఓంకారం, స్వస్తిక్, జ్యోతి, ఆకు, చేయి, నమస్కారం, కన్ను, గోమాత, వసుదేవుడు, పార్వతి, సాయి, ఏనుగు, గొల్లభామ తదితర వివిధ రకాల ఆకృతులతోపాటు వివిధ రూపాల్లో ఉన్న ప్రమిదలు లభిస్తున్నాయి. పుష్పాల ఆకృతిలో ఉన్న ప్రమిదలే కాకుండా పలు డిజైన్లలో తయారుచేసిన మట్టి, సీసపు ప్రమిదలు కూడా ఆకట్టుకుంటున్నాయి. వీటిని కొనేందుకు ప్రజలు ఆసక్తిని కనపరుస్తున్నారు.

బంతి పూలకు బలేగిరాకి...

మార్కెట్లో వివిధ రకాల పూలు ఆకట్టుకుంటున్నాయి. బంతిపూలకు భలే గిరాకి పెరిగింది. మార్కెట్లో కిలో బంతిపూలు రూ. 100 నుండి రూ.150 రూపాయల వరకు అమ్మకాలు చేపడుతున్నారు. మార్కెట్లో పూలరకాలను బట్టి ధరలు పలుకుతున్నాయి. ఇప్పటికే ప్రజలు వివిధ రకాల పూలను సేకరించి దీపావళి పండుగ వేడుకలకు సిద్ధం చేసుకున్నారు. ఎక్కడ చూసినా పూల కేంద్రాలు అమ్మకాలతో బిజీబిజీగా కనిపిస్తున్నాయి.

టపాసుల దుకాణాలు సిద్ధం...

దీపావళి పండుగను పురస్కరించుకొని టపాసుల దుకాణాలు కూడా వెలిశాయి. చిచ్చుబుడ్లు, కాకర వత్తులు, భూ చక్రాలు, కుక్క షేర్లు, ఉల్లిగడ్డ బాంబులు, లక్ష్మీ బాంబులు, 100 వాలా, 1000 వాలా, తాటాకు బాంబులతోపాటు వివిధ రకాల టపాసులు దుకాణాల్లో అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. టపాసులు కూడా వివిధ రకాలను బట్టి మార్కెట్లో ధరలు పలుకుతున్నాయి. గత ఏడాది కంటే ఈ ఏడాది టపాసులకు రేట్లు అధికంగా ఉండడంతో కొనుగోలు చేయడానికి ప్రజలు వెనుకడుగు వేస్తున్నారు. కొందరు ఇప్పటికే టపాసులను కొనుగోలు చేసుకుని పేల్చడానికి సిద్ధమయ్యారు.

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

గీసుకొండ మండలం, నోవంబర్ 7, (జనం సాక్షి) నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం గీసుగొండ మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్), కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాడి శివ, జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు నాగరాజు, కొమ్ము శ్రీకాంత్, సర్పంచులు కూసం రమేష్, వజ్ర రాజు, గీసుగొండ మాజీ ఎంపీటీసీ దౌడు భరత్, మండల క్లస్టర్ ఇన్‌చార్జి హలావత్ వీరన్న, రాంబాబు, మండలంలోని వివిధ గ్రామాల పార్టీ





అధ్యక్షులు దౌడు ప్రవీణ్, మర్రి క్రాంతి, నాగరాజు, రవి, వీరన్నతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తే ఉద్యమం తప్పదు

జిఎంపిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్



చెన్నారావుపేట, నవంబర్ 7 (జనం సాక్షి): ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తే ఉద్యమం తప్పదని జిఎంపిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ అన్నారు. శనివారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో గొల్లకురుమలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకొని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు వారి సమస్యలను పట్టించుకోవడం ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా లబ్ధిదారులకు రూ. 2 లక్షల నగదు అందిస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయకుండా ముఖం చాటేస్తోందని మండిపడ్డారు. వృత్తిలో భాగంగా గొర్రెలు మేపుతూ ప్రమాదవశాత్తు మరణించే గొర్రెల కాపరుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఆ హామీని కూడా విస్మరించిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులుగా ఉన్న గొల్లకురుమ యువతకు రూ. 50 లక్షలతో గొర్రెల ఫారాలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్లుగీత, చేనేత కార్మికులకు మాదిరిగానే 50 సంవత్సరాలు నిండిన గొల్లకురుమలకు కూడా నెలవారీ పింఛన్ అందించాలని కోరారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రతి గ్రామంలో పశువైద్యశాల ఏర్పాటు చేయాలని, మూగజీవాలకు అవసరమైన మందులను ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గొల్లకురుమల సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వంపై ఆందోళనలు, ఉద్యమాలు చేపట్టేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేనిపక్షంలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మంతుర్తి అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు బోయిని రాజు, కుక్కల సతీష్, లెంకలపల్లి రాజు, గుండు బాలకృష్ణ, లంకలపల్లి కరుణాకర్, కుక్కల రాజు, కసరబోయిన కుమార్, కుక్కల మల్లయ్య, లెంకలపల్లి ముండయ్య, కుర్రు రవికుమార్, కుక్కల సాంబయ్య, కుక్కల ఐలయ్య, కసరబోయిన రాజ్ కుమార్, భూక్య నామ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థల్లో ఓటు హక్కు అత్యంత విలువైనది

నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె. వీరస్వామి



తొర్రూరు /నెల్లికుదురు నవంబర్ 7 (జనం సాక్షి): జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి గారి ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురులో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్--1 , యూనిట్--2 ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన మరియు క్విజ్ పోటీలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎన్నికల వ్యవస్థ, భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు, ఎన్నికల కమిషన్ విధులు, స్వేచ్ఛాయుత , నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ వంటి అంశాలపై వ్యాసరచన , క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె . వీరస్వామి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని ప్రతి పౌరుడు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా యువత ఎన్నికల ప్రాముఖ్యతను తెలుసుకొని సమాజంలో ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు వేయడం అనేది కేవలం హక్కు మాత్రమే కాకుండా ఒక సామాజిక బాధ్యత కూడా అని తెలిపారు. ముఖ్యంగా యువత ఎన్నికల ప్రక్రియపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని సూచించారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసి అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు, ఆలోచనా సామర్థ్యం మరియు ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించడానికి, ప్రజాస్వామ్య విలువల పట్ల అవగాహన పెంపొందించడం, ఎన్నికల ప్రక్రియపై సమగ్ర పరిజ్ఞానాన్ని కల్పించడం, ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేయడం మరియు బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మర్సకట్ల అనిల్ కుమార్, పెద్దూరి వెంకటేశ్వర్లు, కందికొండ బాబు, బి. నాగేశ్వరరావు, ఏ. సుధాకర్, కె. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రేగులగూడెం రైతు వేదికలో 'పాలం బడి' వ్యవసాయ మెలకువలపై రైతులకు శిక్షణ



కాటారం నవంబర్ 7 (జనం సాక్షి) :కాటారం మండలం రేగులగూడెం రైతు వేదికలో ఆత్మ వారి సౌజన్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు 'పొలం బడి' శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారిణి శ్రీమతి పూర్ణిమ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయంలో మెలకువలు, ఆధునిక పద్ధతులపై రైతులకు శాస్త్రవేత్తలు మరియు అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులకు వివరించిన ప్రధాన అంశాలు కిట్ల పంపిణీ పొలం బడి కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు వ్యవసాయ కిట్లను పంపిణీ చేశారు. విత్తన శుద్ధి నాణ్యమైన దిగుబడి సాధించడానికి మరియు తెగుళ్ల నివారణకు విత్తన శుద్ధి ఏ విధంగా చేయాలో ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. మట్టి నమూనాల సేకరణ భూసార పరీక్షల కోసం మట్టి నమూనాలను సరైన పద్ధతిలో ఎలా సేకరించాలో రైతులకు తెలియజేశారు.నేల ఆరోగ్య నిర్వహణ భూసారాన్ని కాపాడుకుంటూ, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునే విధానాలపై దిశానిర్దేశం చేశారు.సమగ్ర సస్యరక్షణ పంటలను ఆశించే చీడపీడలు, పురుగుల ఉధృతిని తట్టుకునేందుకు తక్కువ ఖర్చుతో కూడిన సమగ్ర సస్యరక్షణ పద్ధతుల గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, శాస్త్రవేత్త, మండల వ్యవసాయ అధికారిణి శ్రీమతి పూర్ణిమ, వ్యవసాయ విస్తరణ అధికారులు రేగులగూడెం గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ దరఖాస్తుల స్వీకరణ తాత్కాలికంగా నిలిపివేత



పాలకుర్తి, నవంబర్ 07 (జనంసాక్షి) పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా ఫారం-18 దరఖాస్తుల స్వీకరణకు తాత్కాలిక విరామం ప్రకటించారని, తిరిగి దరఖాస్తుల స్వీకరణ నవంబర్ 25 నుంచి డిసెంబర్ 12 వరకు కొనసాగుతుందని టిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎర్రబెల్లి వినయ్ రావు తెలిపారు. ఇప్పటివరకు ఓటు నమోదు చేసుకోని అర్హులైన పట్టభద్రులు ఈ విషయాన్ని గమనించి, తిరిగి అవకాశం వచ్చిన వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. పట్టభద్రుల గొంతుకను చట్టసభలో వినిపించాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగి ఉండటం ఎంతో ముఖ్యమన్నారు. ఓటరు నమోదు చేసుకొని,తన ప్రజాస్వామ్య హక్కును కాపాడుకోవాలన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



టేకుమట్ల నవంబర్ 7 జనంసాక్షి టేకుమట్ల మండలం గరిమిళ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం తండ్రి దాసరపు లింగయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న నాయకులు వారి గ్రామంలోని వారి ఇంటికి వెళ్లి మృతుని చిత్ర పటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించారు ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చైర్మన్ ,దళిత రత్న దబ్బేట రమేష్, టీపీసీసీ ఎస్సీ సెల్ కార్యదర్శి పుల్యాల గాంధీ, మొగుళ్ళపల్లి మండల ప్రధాన కార్యదర్శి మంద సాంబయ్య, టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి శాస్త్రాల కిరణ్,రేణుకుంట్ల శంకర్,పార్నంది రాములు,మధునయ్య, సదానందం పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ సోమేశ్వర స్వామి మాస కళ్యాణం



పాలకుర్తి, నవంబర్ 07 (జనంసాక్షి) శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా చండిక అమ్మవారి ఆలయంలో శనివారం చండికాసమేత శ్రీ సోమేశ్వర స్వామి వారికి మాస కళ్యాణం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్ఛారణల మధ్య మహా వైభవోపే తంగా జరిగింది. భక్తులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, ఆలయ అర్చకులు దేవగిరి లక్ష్మన్న. నాగరాజు. సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం
సోషల్ మీడియా జిల్లా కన్వీనర్‌గా జనగాని ప్రవీణ్ గౌడ్
మండల కన్వీనర్‌గా గోడిశాల అర్జున్ గౌడ్



ఎల్క తుర్తి అక్టోబర్ 7 జనం సాక్షి తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సోషల్ మీడియా నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు. హనుమకొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా జనగాని ప్రవీణ్ గౌడ్ ను, ఎల్కతుర్తి మండల కన్వీనర్‌గా గోడిశాల అర్జున్ గౌడ్ ను నియమించారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘంనకు సేవలు అందిస్తున్న ప్రవీణ్ గౌడ్, అర్జున్ గౌడ్‌లను వారి యొక్క సేవలు సంఘమునకు చాలా అవసరమని వారిని గుర్తించి జిల్లా మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించడం జరిగింది శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తమపై పూర్తి నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు కేజీకేఎస్ జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, శక్తివంచన లేకుండా సంఘము అభివృద్ధికి, గీతా కార్మికులకు సేవలు అందిస్తామని, గీతకార్మిక సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని జనగాని ప్రవీణ్ గౌడ్, అర్జున్ గౌడ్‌లు తెలిపారు.

పెండింగ్ దరఖాస్తులు, ఫైళ్ల పరిష్కారంలో వేగం పెంచాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 7, జనం సాక్షి ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ దరఖాస్తులు, ఫైళ్ల పరిష్కారం వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి, ఆర్.డి.ఓ. శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జి.ఓ. నెం. 76 క్రింద వచ్చిన దరఖాస్తుల పురోగతి, జి.ఓ. నెం. 59 దరఖాస్తుల పరిష్కారం, భూసేకరణ ప్రక్రియ, భూ భారతి ఫైళ్ల పరిష్కారం, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంపై సమీక్షించారు. ఆయా అంశాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ఫైళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులు, ఫైళ్ల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్ణీత గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ సంబంధిత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గంగారంలో బోర్‌వెల్ రీఛార్జ్ ట్రెంచ్ పనులు ప్రారంభం



నెన్నెల, నవంబర్ 7 (జనం సాక్షి) నెన్నెల: మండలంలోని గంగారం గ్రామంలో వీబీజీ రామ్‌జీ పథకంలో భాగంగా బోర్‌వెల్ రీఛార్జ్ ట్రెంచ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. సర్పంచ్ జాడి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్మాణ పనులు చేపట్టే ప్రదేశంలో ముగ్గు వేసి పనులకు శ్రీకారం చుట్టారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకించి భూగర్భ జలమట్టాన్ని పెంపొందించడమే ఈ పనుల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ మణితేజ, ఈసీ స్వామి, టీఏ కళ్యాణ్, వార్డు సభ్యుడు కస్తూరి పొచ్చన్న పాల్గొన్నారు.

నిర్మల్ రైతు గర్జన సభను విజయవంతం చేయాలి

ఈ నెల 11న కేటీఆర్ హాజరు

ప్రతి కార్యకర్త సభకు తరలిరావాలి: బోథ్ ఎమ్మెల్యే పిలుపు



నెరడిగొండ నవంబర్7 (జనంసాక్షి): నిర్మల్‌లో ఈ నెల 11న నిర్వహించనున్న రైతు గర్జన సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో సభను విజయవంతం చేయాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ శనివారం రోజున కార్యకర్తలకు,ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కార్యకర్తలతో మాట్లాడుతూ రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న రైతు గర్జన సభకు ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో తరలిరావాలని సూచించారు.గ్రామాల వారీగా కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ సభకు ప్రజలను సమీకరించాలని దిశానిర్దేశం చేశారు.సభ విజయవంతానికి ప్రతి కార్యకర్త బాధ్యతగా కృషి చేయాలని కోరారు.

మక్కా పర్యటన ముగించుకొని నిర్మల్‌కు చేరుకున్న అజార్ హుస్సేన్‌కు ఘన సన్మానం



నిర్మల్ టౌన్ , నవంబర్ 07,(జనంసాక్షి) మక్కా పర్యటనను విజయవంతంగా ముగించుకొని నిర్మల్ పట్టణానికి చేరుకున్న టీపీసీసీ మైనారిటీ జనరల్ సెక్రటరీ అజార్ హుస్సేన్‌కు శనివారం మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అజార్ హుస్సేన్‌కు పూలమాల వేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమంద్ అలీతో పాటు, కౌన్సిలర్లు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అజార్ హుస్సేన్‌కు అభినందనలు తెలిపారు.

సారంగాపూర్‌లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలు



సారంగాపూర్, నవంబర్ 7(జనం సాక్షి) దేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలను సారంగాపూర్ అంబేద్కర్ చౌక్‌లో శనివారం 'కలాం గుణం ఎడ్యుకేషనల్ అండ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ' ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోనేరు భూమన్న పాల్గొని ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశంలో సాంకేతిక విద్యాభివృద్ధికి మౌలానా ఆజాద్ చేసిన కృషి మహోన్నతమైనదని, ఆయనను యువత ఆదర్శంగా తీసుకోవాలని సర్పంచ్ పేర్కొన్నారు. మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సారెడ్డిలు మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా మహనీయుల సేవలను స్మరించుకుంటూ 15 రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వతంత్రానంతరం దేశ తొలివిద్య శాఖ మంత్రిగా దేశంలో ఉన్నత సాంకేతిక విద్య ఉన్నతికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఒక ప్రణాళిక రూపొందించుకొని ముందుకెళ్లారని చెప్పారు.ఆయానలో ఉన్న విద్యా వైజ్ఞానిక, రాజకీయపరమైన తెలివితేటలను గుర్తించి అప్పటి మహనీయులైన సముచిత ప్రాధాన్యతనిచ్చి పదవులను అందజేశారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజ్ మహమ్మద్, సొసైటీ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్, గౌరవ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ ఖదీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇంతియాజ్, మహమ్మద్ కరీముద్దీన్, మహమ్మద్ జుబేర్ హుస్సేన్ ఖాన్, తాజీమ్ ఖాన్ ,కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాధవరావు, ఉప సర్పంచ్ ఆయిర కృష్ణారెడ్డి, నక్క రాజన్న, వీరయ్య, సొసైటీ మండల అధ్యక్షులు సయ్యద్ నాయిం ఉద్దీన్,ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ కబీర్, సర్పంచ్ దిలీప్ కుమార్, ప్రజాప్రతినిధులు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు అద్వితీయం: డీసీసీ అధ్యక్షురాలు



జైనూర్, నవంబర్ 7(జనం సాక్షి) మండలం పోచంలొద్ది గ్రామంలో ఆదివాసీల విశిష్ట సంస్కృతి, సంప్రదాయాలకు దండారి--గుస్సాడీ ఉత్సవాలు నిలువుటద్దమని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఆత్రం సుగుణ,పేర్కొన్నారు. జైనూర్ మండలంలోని పోచంలొద్ది గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న దండారి ఉత్సవాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న ఆమెకు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు సంప్రదాయ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె గ్రామ దేవతలకు, ఏత్మాసూర్ దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. నెమలి పించాల టోపీలు ధరించి, సంప్రదాయ వస్త్రధారణతో లయబద్ధంగా నృత్యం చేస్తున్న గుస్సాడీ కళాకారులను ఆమె ఆత్మీయంగా పలకరించి, వారితో కలిసి ఉత్సాహంగా నృత్యం చేశారు.



ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు మాట్లాడుతూ: తరతరాలుగా వస్తున్న ఆదివాసీల జీవన విధానం, ప్రకృతితో ముడిపడిన ఆచారాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. గ్రామాల మధ్య బంధుత్వాలను, ఐక్యతను పెంపొందించడంలో దండారి వేడుకలు ఎంతో విశిష్టమైనవని తెలిపారు. ఆదివాసీల కళలు, గుస్సాడీ నృత్య సంప్రదాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఆదివాసీ గ్రామాల అభివృద్ధికి, వారి సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో, పోచంలో ది గ్రామ సర్పంచ్ మడవి మనోహర్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

చలివాగులో అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామ్ రామచందర్ మాదిగ, టేకుమట్ల మండల అధ్యక్షుడు మచ్చ శ్రీకాంత్ మాదిగ డిమాండ్



టేకుమట్ల నవంబర్ 07 జనంసాక్షి జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని చలివాగు పరివాహక ప్రాంతాల నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపై అధికారులు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామ్ రామచందర్ మాదిగ, మండల అధ్యక్షుడు మచ్చ శ్రీకాంత్ మాదిగ డిమాండ్ చేశారు. చలివాగు నుంచి జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను వెంటనే నిలిపివేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలివాగు పరివాహక ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు ఆరోపించారు. అక్రమ ఇసుక రవాణా వల్ల సహజ వనరులు దెబ్బతినడంతో పాటు పర్యావరణానికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని, అయినప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఇసుక అక్రమ రవాణా విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వారు విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఇసుక దందా యథేచ్ఛగా సాగిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతోందని ఆరోపించారు. రెండు పార్టీల పాలనలోనూ ఇసుక అక్రమ రవాణాపై సమర్థవంతమైన నియంత్రణ కనిపించడం లేదని అన్నారు. రాజకీయ పార్టీలు పరస్పర ఆరోపణలు చేసుకోవడం మానేసి, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. చలివాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను గుర్తించి, వాటిని సీజ్ చేయడంతో పాటు అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై చట్టప్రకారం కేసు నమోదు చేయాలి. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కన్నూరి సారయ్య మాదిగ, అక్కల రాజయ్య మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు మాడుగుల వీరయ్య మాదిగ, ఎం ఎస్ పి మండల గౌరవ అధ్యక్షులు అంబాల సారయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి ఇల్లందుల శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కోశాధికారి మచ్చ పైడి మాదిగ, ఎం ఎస్ పి మండల కార్యదర్శి మచ్చ రాములు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై మంత్రి సీతక్క మాటలు విడ్డూరంగా ఉన్నాయి

బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి రామప్పకు గోదావరి జలాలు తెచ్చిన ఘనత కేసీఆర్ దే

బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు మల్క రమేష్



వెంకటాపూర్ (రామప్ప),నవంబర్ 07(జనం సాక్షి): వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంతో పాటు పలు పంచాయతీల్లో శు క్రవారం పర్యటించిన మంత్రి సీతక్క గ్రామాల అభివృద్ధి, రామప్ప రిజర్వాయర్‌కు నీటి సరఫరా, కాళేశ్వరం ప్రాజెక్టుపై చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు దూరంగా ఉండటం తోపాటు ఈ ప్రాంత ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్క రమేష్ తీవ్ర స్థాయిలో విమర్శించారు.ఈ మేరకు ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామ స్వరాజ్యానికి పెద్దపీట వేసి, పల్లెల రూపురేఖలనే మార్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గ్రామపంచాయతీ భవనాలు, పల్లె ప్రకృతి వనాలు, వీధి దీపాలు, డంపింగ్ యార్డులు, వైకుంఠధామాలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఆశా వర్కర్ల వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు గత ప్రభుత్వం కృషి చేసిందన్నారు.మూడేళ్లుగా అధికారంలో ఉండి ములుగు జిల్లాకు మీరు కొత్తగా సాధించిన అభివృద్ధి ఏమిటని మంత్రి సీతక్కను ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులకు, నిర్మించిన భవనాలకు రిబ్బన్లు కట్ చేస్తూ వాటిని మీ ప్రభుత్వ ఘనతగా ప్రచారం చేసుకోవడం తప్ప కొత్తగా సాధించిందేమిటని నిలదీశారు. ప్రజల ముందు అభివృద్ధి గురించి గొప్పలు చెప్పడం కాదు, క్షేత్ర స్థాయిలో చేసిన పనులను చూపించాలని సవాల్ విసిరారు.రామప్పకు నీళ్లు తెచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. కాకతీయుల చారిత్రక వారసత్వమైన రామప్ప చెరువును నిత్యం నీటితో కళకళలాడేలా చేయాలనే సంకల్పంతో కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందని మల్క రమేష్ తెలిపారు. మాజీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కృషితో భీంగనపూర్ చెరువు నుంచి రామప్ప చెరువుకు నీటిని తరలించే ఏర్పాట్లు చేసి రామప్పను నిండు కుండలా మార్చేందుకు చర్యలు చేపట్టారని గుర్తు చేశారు.మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ములుగు జిల్లాకు కొత్తగా ఎక్కడి నుంచి నీళ్లు తీసుకొచ్చారని ప్రశ్నించారు. నిజంగానే కొత్తగా నీటి వనరులు కల్పించి ఉంటే, వేసంగి పంటకు సాగునీరు ఇవ్వలేమని ఎందుకు చెబుతున్నారని నిలదీశారు. రైతులకు సాగునీరు అందించలేని పరిస్థితుల్లో గ్రామాల అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.కాళేశ్వరంపై అవగాహన లేకుండా విమర్శలు హాస్యాస్పదం

కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణలోని అనేక ప్రాంతాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టును నిర్మించిందని తెలిపారు. ప్రాజెక్టుపై మూడేళ్లుగా విమర్శలు చేయడం తప్ప, ప్రాజెక్టు ద్వారా రైతులకు నీళ్లు అందించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చొరవ చూపడం లేదని ప్రశ్నించారు. మేడిగడ్డ బ్యారేజీ సమస్యలను పరిష్కరించి, అందుబాటులో ఉన్న నీటిని రైతులకు అందించేందుకు ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు.ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? రైతులకు సాగునీరు ఎక్కడ? గ్రామాలకు అభివృద్ధి ఎక్కడ? అని ప్రశ్నించిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సమాధానం చెప్పకుండా గత ప్రభుత్వంపై నిందలు వేయడం తగదన్నారు.

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కనపెట్టి ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. గత ప్రభుత్వం నిర్మించిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేస్తూ వాటిని తమ విజయాలుగా చెప్పుకోవడం మానుకోవాలని హితవు పలికారు.

మంత్రి సీతక్కకు మల్క రమేష్ సూటి ప్రశ్నలు

1. మూడు సంవత్సరాల పాలనలో ములుగు జిల్లాకు కొత్తగా తీసుకొచ్చిన సాగునీటి ప్రాజెక్టు ఏది?
2. రామప్ప చెరువుకు మీరు కొత్తగా అందించిన నీటి వనరు ఏమిటి?
3. రైతులకు వేసంగి పంటకు సాగునీరు అందించలేమని ఎందుకు చెబుతున్నారు?
4. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన అభివృద్ధి పనులను మీ ప్రభుత్వ ఘనతగా ఎందుకు ప్రచారం చేసుకుంటున్నారు?
5. కాళేశ్వరం ప్రాజెక్టు సమస్యలను పరిష్కరించి రైతులకు నీళ్లు అందించేందుకు మీ ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటని ఆయన ప్రశ్నలు గుప్పించారు. ఇకనైనా అబద్ధపు ప్రచారాలు, రాజకీయ విమర్శలు పక్కనపెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మంత్రి సీతక్కకు మల్క రమేష్ హితవు పలికారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, సరైన సమయంలో తమ ఓటు ద్వారా సమాధానం చెబుతారని ఆయన స్పష్టం చేశారు.

కేయూలో ఖాళీగా ఉన్న 270 పీజీ సీట్లను వెంటనే భర్తీ చెయ్యాలి

ఖాళీ సీట్ల భర్తీకి ప్రత్యేక స్పాట్ అడ్మిషన్ల నోటిఫికేషన్ విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్

హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (జనం సాక్షి) : హనుమకొండ కాకతీయ విశ్వవిద్యాలయంలోని క్యాంపస్ కళాశాలల్లో వివిధ పీజీ కోర్సులకు సంబంధించి మొత్తం 29 కోర్సుల్లో 1,337 సీట్లు అందుబాటులో ఉండగా, మొదటి విడత ప్రవేశాల అనంతరం సుమారు 270 సీట్లు ఖాళీగా ఉన్నట్లు పత్రికా కథనాల ద్వారా వెల్లడైందని ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు.ఈ నేపథ్యంలో ఖాళీగా ఉన్న పీజీ సీట్లను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగాఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షుడుచెన్నూరి సాయికుమార్ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ, ఎంతోమంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలనే ఆశయంతో పీజీ ప్రవేశాల కోసం ఎదురుచూస్తున్నారని, మరోవైపు ప్రభుత్వ విశ్వవిద్యాలయంలో వందలాది సీట్లు ఖాళీగా ఉండటం బాధాకరమని అన్నారు. అర్హత కలిగిన విద్యార్థులకు మరో అవకాశం కల్పించి, ప్రత్యేక స్పాట్ అడ్మిషన్ల నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారుఅలాగే ప్రతి కోర్సులో ఖాళీగా ఉన్న సీట్ల వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటించి, ఎలాంటి జాప్యం లేకుండా ప్రవేశాల ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయకపోవడం వల్ల ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే పేద, మధ్యతరగతి విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు చెన్నూరి సాయికుమార్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, భాను ప్రసాద్, బి.ఎన్. చారి, శివ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

గంగారం జన విజ్ఞాన వేదిక మండల కమిటీ ఎన్నిక



గంగారం నవంబర్ 7 (జనం సాక్షి) ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారంలో జేవీవీ మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.జన విజ్ఞాన వేదిక జిల్లా పర్యావరణ కార్యదర్శి, వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య మరియు జేవీవీ కొత్తగూడ మండల అధ్యక్షులు నెల్లట్ల రాము ఆధ్వర్యంలో నూతన గంగారం మండల కమిటీని ఎన్నిక చేశారు. అధ్యక్షులుగా పెనుక వీరాస్వామి, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు, ప్రధాన కార్యదర్శిగా ముడిగా రమేష్, జీవ శాస్త్ర ఉపాధ్యాయులు, చెకుముకి కన్వీనర్‌గా గుమ్మడి వెంకటలక్ష్మి, సమత కన్వీనర్ గా బూర్క సవితలను అలాగే మిగతా కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జేవీవీ జిల్లా పర్యావరణ కార్యదర్శి డాక్టర్ పులుసం సాంబయ్య మాట్లాడుతూ, జన విజ్ఞాన వేదిక ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్, స్వావలంబన కోసం సైన్స్, శాస్త్రీయత కోసం సైన్స్ అనే కాన్సెప్ట్ తో పని చేస్తుందని, సమాజంలోని మూఢాచారాలను రూపుమాపి విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరిని పెంపొందించడం కోసం చెకుముకి పరీక్షలను నిర్వహిస్తుందని, అందుకోసం జేవీవీలో స్వచ్ఛందంగా చేరి శాస్త్రీయత కోసం పని చేయాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ కరువు నివారణకు కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి

○ కేంద్రం ప్రభుత్వం పక్షపాత వైఖరి విడాలి ○ తెలంగాణకు 20వేల కోట్ల తక్షణ కరువు సహాయం అందించాలి ○ ఈనెల 10న కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాలు ○ సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి



తొర్రూరు , నవంబర్ 7 (జనం సాక్షి): తొర్రూరు మండలం వెలికట్ట గ్రామంలో రాపాక శ్రీనివాస చారి అనే ఒక యువరైతు అప్పు తెచ్చి పంట వేయగా బోర్లు నీరు ఎండిపోయి వానలు పడక సుమారు 5 ఎకరాల వరి పంట ఎండిపోవడం జరిగింది. తొర్రూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని వారన్నారు రాష్ట్రంలో ఎల్-నినో ప్రభావంతో కురిసిన అల్పవర్షపాతం కారణంగా 31 జిల్లాల వ్యాప్తంగా 365కు పైగా మండలాలు తీవ్ర వర్షాభావం, కరువు బారిన పడి విలవిలలాడుతున్నాయని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ కరవు నివారణకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలనిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లిసిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధిలి మాట్లాడుతూ దాదాపు 20 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయి, రైతాంగం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని, తెలంగాణలో నెలకొన్న ఈ కరువు పరిస్థితిపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్రాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కరువు కారణంగా దెబ్బతిన్న రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తు సహాయ నిధి నుండి వెంటనే రూ. 20,000 కోట్ల ప్రత్యేక సహాయాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర విపత్తు నిర్వహణ బృందాలను వెంటనే తెలంగాణలోని కరువు ప్రభావిత జిల్లాలకు పంపి, పంట నష్టం, తాగునీటి కొరతపై క్షేత్రస్థాయి పరిశీలన జరిపించాలన్నారు. ఎండిపోయిన వరి, పత్తి తదితర పంటలకు గాను ఎకరానికి కనీసం రూ. 30,000 చొప్పున రైతుల ఖాతాల్లోకి నేరుగా నష్టపరిహారం జమ చేయాలని, ఉపాధి హామీ పథకం కింద పనిదినాలను 150 రోజులకు పెంచాలని, కరువు ప్రభావిత ప్రాంతాల్లోని రైతుల పంట రుణాలను రీ-షెడ్యూల్ చేయడంతో పాటు ఈ సంవత్సరానికి వడ్డీ మినహాయింపు ఇవ్వాలని, సాగునీటి పంపింగ్ కోసం ఉచిత విద్యుత్ సరఫరాకు అవసరమైన అదనపు గ్రిడ్ సహాయాన్ని కేంద్రం అందించాలని కోరారు.రాష్ట్రం పట్ల కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపించడం తగదని,కరువు రాకాసి కోరల్లో చిక్కుకున్న తెలంగాణ రైతును కాపాడడం కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ బాధ్యత అని, వెంటనే స్పందించని పక్షంలో తెలంగాణ వ్యాప్తంగా రైతాంగం తరపున భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓమా బిక్షపతి, సిపిఐ తొర్రూర్ మండల కార్యదర్శి బందు మహేందర్, సిపిఐ తోరూర్ మండల సహాయ కార్యదర్శిలు గణపురం లక్ష్మణ్,పేరబోయిన కిరణ్ కుమార్, సిపిఐ తొర్రూరు పట్టణ కార్యదర్శి ముద్దరబోయిన వెంకన్న, భోగ ఈశ్వరయ్య, కోటగిరి కృష్ణమూర్తి, మంగళపల్లి మల్లయ్య, కాసాని వెంకన్న, చంద్రయ్య, పసుల యాకయ్య, దాసరి కృష్ణమూర్తి, ఏ ఐ వై ఎఫ్ నాయకులు బూరుగు వీరేష్, పేరబోయిన క్రాంతి కుమార్. ఇతరులు పాల్గొన్నారు.

తొర్రూరు పట్టణాన్ని అన్నరంగంలో అభివృద్ధి చేయడమే ధ్యేయం- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొర్రూరు, నవంబర్ 7 (జనం సాక్షి): మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని అన్ని వార్డుల్లో రూ.80 లక్షల సాధారణ నిధుల (ఎం జి ఎఫ్)తో చేపట్టనున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు మరియు కల్వర్టుల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్లు, డ్రైనేజీ సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.తొర్రూరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, పట్టణ అధ్యక్షులు వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్, మండల అధ్యక్షులు రవీంద్ర చారి,వార్డు కౌన్సిలర్లు బాపు రెడ్డి, పెద్దగాని కళావతి సోమన్న, భద్రు నాయక్, బసనబోయిన ఐలమ్మ, , కంటెస్టెడ్ కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో పారదర్శకతే లక్ష్యం


మేట్లకు ప్రత్యేక శిక్షణ ఎన్ఎంఎంఎస్ యాప్ నిర్వహణపై అవగాహన



చిట్యాల, నవంబర్ 7 (జనం సాక్షి): ఉపాధి హామీ పథకంలో కూలీల హాజరు నమోదు, పనుల నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటించాలని ఎంపీడీఓ సురేందర్ సూచించారు. శనివారం చిట్యాల మండల కేంద్రంలో మండలంలోని అన్ని గ్రామాల మేట్లకు 'వి బి –గ్రామ్ జి ' అంశంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేట్ల విధులు, బాధ్యతలు, కూలీల హాజరు నమోదు,ఎన్ఎంఎంఎస్ మొబైల్ యాప్ ద్వారా హాజరు ఫొటోల అప్‌లోడ్, పనుల క్షేత్రస్థాయి పర్యవేక్షణపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేపడుతూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీకాంత్, ఎండీ అబ్దుల్ అలీం, ఈసీ సుధాకర్, ప్రవంతి, ఫీల్డ్ అసిస్టెంట్లు, వివిధ గ్రామాల మేట్లు పాల్గొన్నారు.

జోహర్ హైస్కూల్ ఆధ్వర్యంలో ఎల్ నినో పై అవగాహన ర్యాలీ

నీటి పొదుపు, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల చైతన్యం



వెంకటాపూర్ (రామప్ప), నవంబర్ 07(జనం సాక్షి):- వాతావరణ మార్పులు, ఎల్ నినో ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వెంకటాపూర్ మండల కేంద్రంలోని జోహార్ హైస్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ హమీద ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్లకార్డులు, పోస్టర్లతో ఉత్సాహంగా పాల్గొని ప్రజలకు చక్కటి సందేశం అందించారు.ఎల్ నినో వల్ల వాతావరణంలో వస్తున్న మార్పులు, భవిష్యత్తులో ఎదురయ్యే పరిస్థితులు, నీటి కొరత నివారణ, నీటి పొదుపు, చెట్ల పెంపకం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై విద్యార్థులు ప్రజలకు వివరించారు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సమాజంలో ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా హమీద మాట్లాడుతూ...నేటి విద్యార్థులే రేపటి పౌరులని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. నీటిని వృథా చేయకుండా పొదుపు చేయాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని, వాతావరణ మార్పుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, పర్యావరణ స్పృహ, సేవాభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అంబేద్కర్, వివేకానంద విగ్రహాలు జోలికొస్తే సహించేది లేదు!



నల్లబెల్లి, నవంబర్ 07 (జనంసాక్షి): మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, స్వామి వివేకానంద విగ్రహాల జోలికొస్తే సహించేది లేదని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు ఆకుల సాంబారావు హెచ్చరించారు. విగ్రహాలను తొలగిస్తామంటూ ఆర్టీసీ అధికారులు ఆదేశాలు జారీ చేయడాన్ని నిరసిస్తూ తహసిల్దార్ కార్యాలయం ఎదుట శనివారం అర్ధ నగ్న ప్రదర్శన చేశారు. విగ్రహాలను తొలగించాలనే ఆర్టీసీ అధికారుల నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఉద్యమకారులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఆకుల సాంబారావు మాట్లాడుతూ...అంబేద్కర్ విగ్రహం రాజ్యాంగ విలువలకు, సామాజిక న్యాయానికి ప్రతీక కాగా, స్వామి వివేకానంద విగ్రహం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అలాంటి మహనీయుల విగ్రహాలను తొలగిస్తామని ఆర్టీసీ అధికారులు ఆదేశాలు జారీ చేయడం సరైన నిర్ణయం కాదన్నారు. ప్రజల మనోభావాలను గౌరవించకుండా విగ్రహాల తొలగింపునకు ప్రయత్నించడం సమంజసం కాదని, ఆర్టీసీ అధికారులు తమ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విగ్రహాలను తొలగించే ప్రయత్నం చేస్తే ప్రజాసంఘాలు, అంబేద్కర్ సంఘాలు, యువజన సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సామాజికవేత్త, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నాయకుడు బట్టు సాంబయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, నల్లబెల్లి మండల బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి గన్నారం అఖిల్, బొమ్మకంటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై కాంగ్రెస్ నాయకుల విమర్శలు మానుకోవాలి

ఇసుక వ్యవహారంపై బహిరంగ చర్చకు బీఆర్ఎస్ సవాల్ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్



టేకుమట్ల నవంబర్ 07 జనంసాక్షి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గారిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న విమర్శలను టేకుమట్ల మండల బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. టేకుమట్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టేకుమట్ల మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గండ్ర వెంకటరమణారెడ్డి అధికారంలో ఉన్నా, లేకపోయినా ప్రభుత్వ నిబంధనలకు లోబడి, ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలకు సేవ చేస్తూ, తన రాజకీయ కార్యకలాపాలను కొనసాగించే వ్యక్తి. కానీ ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ, ప్రభుత్వ అనుమతులు, నిబంధనలతో సంబంధం లేకుండా నియంతృత్వ ధోరణితో అధికారులను బెదిరిస్తూ తన ఇష్టా రాజ్యాంగ వ్యవహారిస్తున్నారు. ముఖ్యంగా మానేరు వాగు, చలివాగుల నుంచి ఇసుకను ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా, చట్టబద్ధమైన నిబంధనలను పాటించకుండా ఈ ప్రాంతం నుంచి తరలిస్తున్నారు. దానికి కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలి. అధికారుల పర్యవేక్షణలో, పోలీసుల బందోబస్తు మధ్య ఇసుక రవాణా జరుగుతున్నప్పుడు దానికి సంబంధించిన అనుమతులు ఏమిటి ఈ ఇసుక ఎక్కడికి తరలిస్తున్నారు ఎవరికి ప్రయోజనం కలుగుతోంది అనే విషయాలను ప్రజలకు బహిరంగంగా తెలియజేయాలి. అదేవిధంగా కోటంచ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పేరు చెప్పి టేకుమట్ల ప్రాంతం నుంచి ఇసుకను తరలించడానికి కారణం ఏమిటి ఆ దేవస్థానాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తన సొంత ఖర్చులతో నిర్మిస్తున్నారా లేక ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్నారా ఈ విషయాన్ని బహిరంగంగా ప్రకటించాలి. ఒకవేళ ప్రభుత్వ నిధులతో దేవస్థాన నిర్మాణం చేపడుతున్నట్లయితే, నిర్మాణానికి సంబంధించిన టెండర్ అంచనాలు, ఇసుక కేటాయింపులు, ఇసుక విలువ, రవాణా అనుమతులకు సంబంధించిన వివరాలు ఉంటాయి కదా! టేకుమట్ల మండలం నుండి అక్రమంగా ఎందుకు దేవుడి పేరు చెప్పి ఇసుక తరలింపు చేస్తున్నారో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి. అక్రమాల గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడటం విడ్డూరంగా ఉంది. గతంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన స్టీల్‌ను ఎత్తుకెళ్లిన వ్యక్తులు కూడా ఈరోజు ఇతరులపై అక్రమాల గురించి మాట్లాడటం సిగ్గుచేటు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గారు చేపట్టిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి. ప్రజల సంక్షేమం, రైతుల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల ప్రగతి కోసం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు. మీ నాయకుడు బ్లాక్‌మెయిల్ రాజకీయాలు, వ్యక్తిగత విమర్శలతో అక్రమాలకు పాల్పడుతుంటే మీరు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు మీరు రాబోయే కాలంలో చరిత్రహీనులుగా నిలిచిపోతారు. వారు అన్నారు గండ్ర వెంకటరమణారెడ్డి రెండుసార్లు భూపాలపల్లి ఎమ్మెల్యేగా ప్రజల మద్దతుతో గెలిచిన నాయకుడని కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలి. రాజకీయాల్లో గెలుపోటములు సహజం. ప్రజాసేవ చేసిన నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలి. మీ నాయకుడు రెండు సార్లు ఓడిపోయి అనుకోకుండా సానుబూతి ప్రజలకు అడ్డగోలు హామీలు ఇవ్వడం వల్ల ప్రజలు మోసపోయి ఓటేశారు.వచ్చే ఎన్నికల్లో మీ నాయకున్ని తరిమి తరిమి కొడతారు తస్మాత్ జాగ్రత్త!

కాంగ్రెస్ నాయకులకు బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సవాల్!

రేపు టేకుమట్ల మండల కేంద్రంలో ఇసుక రవాణా వ్యవహారంపై చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, అన్యాయాలు, మోసాలు దోపిడీ పై కూడా చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం. ఏ అంశంపైనైనా బహిరంగ చర్చకు మేము సిద్ధం. కాంగ్రెస్ నాయకులకు నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే రేపు టేకుమట్ల మండల కేంద్రానికి వచ్చి చర్చలో పాల్గొనాలని సవాల్ విసురుతున్నాం. గండ్ర వెంకటరమణారెడ్డి పై గానీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులపై గానీ నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదు. ఈ ప్రాంత అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల అమలు కోసం ప్రజలతో కలిసి నిరంతరం పోరాటం కొనసాగిస్తాం. ప్రజా సమస్యలపై ప్రశ్నించడం మా బాధ్యత. ఈ ప్రాంతానికి అభివృద్ధి, సంక్షేమం అందించకపోతే ప్రజలందరితో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం. కాంగ్రెస్ నాయకులారా.. వ్యక్తిగత విమర్శలు పక్కనపెట్టి, ప్రజా సమస్యలపై చర్చకు రండి. ప్రజలకు సమాధానం చెప్పండి. అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు సట్ల రవి గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డి మల్లా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి మండల ముఖ్య నాయకులు బండెల నరేష్,పోతనవేణి ఐలయ్య,నేరెళ్ల శ్రీనివాస్, మారం లింగా రెడ్డి, పొన్నం చెంద్రయ్య, గజ్జి రమేష్,నల్లబెల్లి రవీందర్,కొండ్ర ఓదెలు, పి ఏ సిఎస్ డైరెక్టర్ దొడ్ల కోటేశ్వర్, సర్పంచ్‌లు మాట్ల శ్రీనివాస్, పిట్టల భాగ్యలక్ష్మి వీరాస్వామి, మేకల లత రాజు , టౌన్ అధ్యక్షులు నిమ్మల స్వామి,నాయకులు వేమ సారయ్య, బోండ్ల మహేష్ , మారపెల్లి కొమురయ్య,చెలకాని రాకేష్,అరుణ్ కుమార్‌లు పాల్గొన్నారు.

ముఖ్య మంత్రి పరిపాలన రద్దు చేసి గవర్నర్ పాలనా కొనసాగించాలి



జిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర

నూగూర్ వెంకటాపురం నవంబర్ 7(జనం సాక్షి):- శనివారం నాడు వెంకటాపురం మండలం నూగురు కాలనీలో గోండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం మడకం రవి అధ్యక్షతనఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర పాల్గొని మాట్లాడుతూ . ఆదివాసి చట్టాలు రోజు రోజుకి అమలుకు దూరం చేస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ముఖ్యమంత్రి పరిపాలన రద్దుచేసి గవర్నర్ పాలన కొనసాగించి 5వ షెడ్యూల్ భూభాగంలో ఉన్న ఆదివాసి చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ఈ సందర్భంగా గవర్నర్ ను కోరారు.5వ షెడ్యూల్ భూభాగంలో ఎల్టీ ఆర్, 1/70,పిసా,అటవీ హక్కు చట్టాలను పటిష్టంగా అమలు చేసి ఐదవ షెడ్యూల్ భూభాగం అంత కలిపి ఆదివాసులకు స్వయంపాలన ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టం రద్దు చేయాలని గిరిజనేతరులు సుప్రీంకోర్టుకు వెళ్తే. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీల తరఫునుండి నేటి వరకు కూడా సుప్రీంకోర్టులో రిపిటిషన్ దాఖలు చేయలేదంటే ఆదివాసులపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 3 రద్దు కావడానికి కారణం ఈ కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన ఘాటుగా విమర్శించారు. జీవో నెంబర్ 3 ని గిరిజనేతర్లు రద్దు చేయాలని సుప్రీంకోర్టుకు వెళితే కనీసం కూడా అమలు చేయాలని ప్రభుత్వం నుండి రీ పిటిషన్ కూడా వెయ్యలేదంటే ఈ ప్రభుత్వానికి ఆదివాసీలు అంటే ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి చట్టాలు రద్దు కావడానికి కారణం ఈ కాంగ్రెస్ ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి పరిపాలన రద్దుచేసి గవర్నర్ పరిపాలన కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మడకం సురేష్, రామారావు, కృష్ణ,సుజాత,పార్వతి,నగేష్,తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ : ఇద్దరు అరెస్ట్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): గణపురం మండలం వెంకటేశ్వర్లపల్లిలో తాళం వేసిన ఇంట్లో చోరీకి పాల్పడిన ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆగస్టు 11న గ్రామానికి చెందిన అకుదారి లక్ష్మి కుమారుడి ఇంటికి వెళ్లగా, తిరిగి వచ్చేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి బంగారు ఆభరణాలు చోరీ అయ్యాయి. ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు సీసీటీవీ, క్లూస్ టీం ఆధారాలతో దర్యాప్తు చేపట్టారు. శనివారం ఓసీ-3 పరుషరాంపల్లి వద్ద వెంకటేశ్వర్లపల్లికి చెందిన రత్నం ప్రవీణ్ (19), బిడ్డెల రాజేశ్ (23)లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.1.06 లక్షల విలువైన 22.5 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న మరో నిందితుడు బిడ్డెల శ్రీనివాస్ కోసం గాలింపు కొనసాగుతోందని సీఐ కరుణాకర్ రావు తెలిపారు.

ప్రకృతి పరిరక్షణ.. గిరిజనుల ఉపాధే ధ్యేయంగా ఎకో టూరిజం అభివృద్ధి

పర్యాటక రంగంతో ఆదివాసీలకు స్థిరమైన ఆదాయం.. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు

ప్రకృతి వనరులను కాపాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలి

గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలి

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క



ములుగు ప్రతినిధి, నవంబర్ 07(జనంసాక్షి). ప్రకృతి సంపదను పరిరక్షిస్తూ ఆదివాసీ గిరిజనులకు స్థిరమైన జీవనోపాధి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ములుగు జిల్లాలో ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు. అటవీ సంపదకు ఎలాంటి నష్టం కలగకుండా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. శనివారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ స్టేట్ ఛాంబర్‌లో అటవీ, పర్యావరణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్‌తో కలిసి మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో అటవీ, పర్యావరణ పరిరక్షణ, ఎకో టూరిజం అభివృద్ధి, ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, ఆదివాసీ గిరిజనుల జీవనోపాధి తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. అటవీ, పర్యావరణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా జిల్లాకు వచ్చిన జయేష్ రంజన్‌కు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ములుగు జిల్లాలోని దట్టమైన అడవులు, కొండలు, వాగులు, జలపాతాలు, సహజసిద్ధమైన ప్రకృతి ప్రాంతాలు పర్యాటకులను ఆకర్షించే సామర్థ్యం కలిగి ఉన్నాయని అన్నారు. జిల్లా భౌగోళిక పరిస్థితులు, ప్రకృతి వనరుల ప్రత్యేకతలకు అనుగుణంగా ఎకో టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, ప్రకృతి అందాలను ఆస్వాదించేలా పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. పర్యాటక అభివృద్ధిలో స్థానిక ప్రజలను, ముఖ్యంగా ఆదివాసీ గిరిజనులను భాగస్వాములను చేయాలని మంత్రి సూచించారు. స్థానికంగా లభించే అటవీ ఉత్పత్తులు, సంప్రదాయ కళలు, ఆహార ఉత్పత్తులను పర్యాటక రంగంతో అనుసంధానం చేయడం ద్వారా వారికి స్థిరమైన ఆదాయ మార్గాలు కల్పించవచ్చని తెలిపారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అటవీ, పర్యావరణ పరిరక్షణ నిబంధనలను పాటిస్తూనే ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. రహదారులు, తాగునీరు, విద్యుత్, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు తదితర అత్యవసర సదుపాయాల కోసం చేపట్టే అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతుల్లో అనవసర జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న అటవీ, పర్యావరణ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేయాలని జయేష్ రంజన్‌ను మంత్రి కోరారు. ఏజెన్సీ గ్రామాల ప్రజలకు మౌలిక వసతులు అందించడం ప్రభుత్వ బాధ్యత అని, అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని స్పష్టం చేశారు. జిల్లా ప్రకృతి సంపదను భవిష్యత్ తరాలకు కాపాడుతూ, స్థానిక ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు, ఉపాధి అవకాశాలు, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ దిశగా అటవీ, పర్యావరణ శాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధితో యువతకు ఉద్యోగ అవకాశాలు

టాస్క్ ఉచిత శిక్షణను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

ములుగు టాస్క్ కేంద్రం ద్వారా 220 మందికి శిక్షణ.. దాదాపు 100 మందికి ఉద్యోగాలు

ఉద్యోగాలు పొందిన వారికి సగటున నెలకు రూ.25 వేల వరకు వేతనం

బీఎఫ్ఎస్ఐ అనుసంధానంతో కొనసాగనున్న ఉచిత శిక్షణ: మంత్రి దనసరి అనసూయ సీతక్క



ములుగు ప్రతినిధి, నవంబర్ 07(జనంసాక్షి). నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అందించి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. ములుగు జిల్లాలోని టాస్క్ కేంద్రం ద్వారా అందిస్తున్న ఉచిత శిక్షణను యువత సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు. శనివారం ములుగులోని తన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించే బీఎఫ్ఎస్ఐ ప్లేస్‌మెంట్ లింక్డ్ ట్రైనింగ్, 'మేక్ ఇండియా కేపబుల్' ఉచిత ఉద్యోగ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ముందుకు వెళ్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయడంతో పాటు, ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగాలు సాధించేలా టాస్క్ కేంద్రాల ద్వారా నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందిస్తోందని వివరించారు. ములుగు జిల్లాలోని టాస్క్ కేంద్రం ద్వారా ఇప్పటివరకు 220 మందికి ఉచిత శిక్షణ అందించినట్లు మంత్రి తెలిపారు. ప్రతి బ్యాచ్‌లో 50 నుంచి 60 మంది శిక్షణ పొందుతున్నారని, శిక్షణ పొందిన వారిలో దాదాపు 100 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ఉద్యోగాలు పొందిన వారికి సగటున నెలకు రూ.25 వేల వరకు వేతనం లభిస్తోందని తెలిపారు. బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగాలకు సంబంధించిన బీఎఫ్ఎస్ఐ అనుసంధానంతో ఉచిత శిక్షణ కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు మంత్రి వివరించారు. బీఎఫ్ఎస్ఐ ప్లేస్‌మెంట్ లింక్డ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్, 'మేక్ ఇండియా కేపబుల్' కార్యక్రమాల ద్వారా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతలో ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించేందుకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత తమకు అవసరమైన ఐటీ, ఇతర ఉద్యోగ నైపుణ్య శిక్షణను టాస్క్ కేంద్రంలో పొందాలని మంత్రి సూచించారు. శిక్షణతో పాటు ప్లేస్‌మెంట్ అవకాశాలు కూడా అందుబాటులో ఉన్నందున యువత ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. నైపుణ్యాలను పెంపొందించుకొని, ఆత్మవిశ్వాసంతో ఉద్యోగాలు సాధించి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, టాస్క్ సెంటర్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య జ్యోతి హైస్కూల్‌లో ముందస్తు దీపావళి వేడుకలు



నల్లబెల్లి, నవంబర్ 07 (జనంసాక్షి): మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి హైస్కూల్‌లో ముందస్తు దీపావళి వేడుకలను శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం దీపాల వెలుగులు, రంగురంగుల అలంకరణలతో పండుగ శోభను సంతరించుకుంది. వేడుకల్లో భాగంగా విద్యార్థులు దీపావళి పండుగ విశిష్టతను తెలియజేస్తూ పలు సాంస్కృతిక కార్యక్రమాలు, సందేశాత్మక ప్రదర్శనలు నిర్వహించి ఆకట్టుకున్నారు. పండుగల ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఐకమత్య భావనను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి మాట్లాడుతూ.. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ప్రతి ఒక్కరిలో సంతోషం, ప్రేమ, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని కాలుష్యరహిత దీపావళిని జరుపుకోవాలని సూచించారు. దీపం వెలిగితే ఇల్లు వెలుగుతుందని, జ్ఞానం పెంపొందించుకుంటే జీవితాలు వెలుగులతో నిండుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మరియాదాస్, వైస్ ప్రిన్సిపాల్ కుమారస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెరువు శిఖం భూముల కబ్జాపై ధర్మ సమాజ్ పార్టీ నాయకుల ఆగ్రహం: కోర్టు నోటీసులపై స్పందన



ఆత్మకూరు నవంబర్ 07, (జనం సాక్షి) గ్రామ చెరువు శిఖం భూముల కబ్జా వ్యవహారంలో పరకాల సివిల్ కోర్టు నుంచి వచ్చిన ఇన్‌జంక్షన్ ఆర్డర్‌ను కోర్టుపై ఉన్న గౌరవంతో స్వీకరించినట్లు ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు, హౌస్ బుజర్గ్ గ్రామ పంచాయతీ 7వ వార్డు మెంబర్ షేక్ సలీం పాషా తెలిపారు. శనివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. గ్రామంలోని చెరువు శిఖం భూమిని కబ్జా చేసేందుకు యత్నించిన ముక్క సుధాకర్, (ధనుంజయ్) అనే వ్యక్తి తమ సొంత భూమినే ఆక్రమిస్తున్నామంటూ అబద్ధపు ఆరోపణలతో సివిల్ కోర్టులో పిటిషన్ వేశారని మండిపడ్డారు. నకిలీ పట్టా పత్రాలు సృష్టించి ప్రభుత్వం వద్ద ఉద్యోగాలు చేసి పెన్షన్లు పొందుతూ ఇటువంటి అక్రమాలకు పాల్పడుతున్న వారికి తగిన బుద్ధి చెబుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ జిల్లా నాయకుడు మైదం రవి మాట్లాడుతూ, అణగారిన వర్గాల రైతులకు చెరువు శిఖం భూములు పట్టాలు కావని చెప్పి అగ్రకులాలకు విక్రయించి సొమ్ము చేసుకున్న రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను హెచ్చరించారు. అధికారులు ఇప్పటికైనా తమ తప్పిదాలను సరిదిద్దుకోవాలని, లేని పక్షంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ప్రజలను ఏకం చేసి భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని తెలిపారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పెద్దవంగర నవంబర్ 07(జనం సాక్షి) ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గ్రామంలో ఇటీవల మృతి చెందిన కుటుంబ సభ్యులను మామిడాల యశస్విని రెడ్డి, పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి వారి మృతికి గల కారణాలు, కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆప్తులను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో తాము అండగా ఉంటామని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రంగు మురళి, స్థానిక సర్పంచులు ఉప సర్పంచ్లు పార్టీ సీనియర్ నాయకులు మాజీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ప్రవీణ్ రావు, రవీందర్ రెడ్డి, బానోత్ గోపాల్ నాయక్, జాటోత్ వెంకన్న, బిసు హరికృష్ణ , ఎండి రహీం , వేణు శ్రీనివాస్, శ్రీధర్, వేణుగోపాలరావు , కర్ణాకర్ , రవి, ఉప్పలయ్య, శోభన్, ముస్కు మహేందర్, జాటోత్ పరమేష్ ,నరేష్,మహిళా చిలుక దేవేందర్,మంజుల లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఎమ్మెల్యేని కలిసిన కొలిపాక సతీష్





స్టేషన్ ఘన్‌పూర్,నవంబర్ 07 (జనంసాక్షి) : విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చిన సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిని, వరంగల్ ఎంపీ కడియం కావ్యని హనుమకొండలోని క్యాంపు కార్యాలయంలో శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు కొలిపాక సతీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. అమెరికా పర్యటన ముగించుకొని స్వదే శానికి వచ్చిన సందర్భంగా, దీపావళి సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి సతీష్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సందీప్ యాదవ్, నీల శ్రావణ్, శ్రీనివాస్, శివకృష్ణ పాల్గొన్నారు.

భూపాలపల్లి ప్రభుత్వ వైద్య కళాశాలకు 12 పీజీ సీట్లు మంజూరు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి ప్రభుత్వ వైద్య కళాశాలకు 12 పీజీ సీట్లు మంజూరైనట్లు ప్రిన్సిపాల్ డా. శ్రీధర్ రావు తెలిపారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ / మెడికల్ కౌన్సిలింగ్ కమిటీ నుంచి పీజీ కోర్సులకు మొత్తం 12 సీట్లు మంజూరయ్యాయని, ఇందులో ఎం.డి. జనరల్ మెడిసిన్ – 4, ఎం.ఎస్. ప్రసూతి, స్త్రీ వైద్యులు – 4, ఎం.ఎస్. ఆర్థోపెడిక్స్ – 4 సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. సీట్ల రాకకు ఎమ్మెల్యే ప్రోత్సాహం, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ ఎంతగానో దోహదపడిందని, పీడియాట్రిక్స్ విభాగంలో కూడా పీజీ సీట్లు వచ్చే అవకాశం ఉందని, ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. పీజీ సీట్ల రాకతో జిల్లాలోని వైద్య విద్యార్థులకు వైద్య విద్యను అభ్యసించే అవకాశంతో పాటు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. అలాగే ఈ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో మొదటి సంవత్సరం 91 శాతం, మూడో సంవత్సరం 99 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

చిన్నమడూరు జెడ్పీ పాఠశాలలో డిజిటల్ విద్యకు శ్రీకారం

సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులకు సరికొత్త అభ్యసన విధానం



దేవరుప్పుల, నవంబర్ 7 (జనం సాక్షి) దేవరుప్పుల మండలం చిన్నమడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం మంజూరు చేసిన ఆధునిక డిజిటల్ విద్యా బోధన సదుపాయాన్ని గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడాపెంపొందించుకోవాలని అన్నారు. డిజిటల్ బోధనతో క్లిష్టమైన పాఠ్యాంశాలను సైతం దృశ్యరూపంలో సులభంగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ ఆధునిక విద్యా సదుపాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కళావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యువ సంవద్ -- వికజిత్ భారత్ 2047

యువత ఆలోచనలే.. వికసిత్ భారత్‌కు పునాదులు!



ములుగు ప్రతినిధి, నవంబర్ 07(జనంసాక్షి). ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యువ సంవద్ -- వికసిత్ భారత్ 2047 కార్యక్రమాన్ని ములుగు జిల్లా యువమోర్చా జిల్లా అధ్యక్షులు మాదరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ములుగు జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరికొండ బలరాం విద్యార్థులు, యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనలో యువత పాత్ర, దేశ అభివృద్ధిలో యువత బాధ్యత, నూతన ఆవిష్కరణలు, నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి, ఆత్మనిర్భర్ భారత్ వంటి కీలక అంశాలపై యువతతో చర్చించారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడంలో నేటి యువతే రేపటి నాయకులని, దేశ నిర్మాణంలో ప్రతి యువకుడు క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్యా జవహర్ లాల్, జిల్లా ఉపాధ్యక్షులు జీనుకల కృష్ణాకర్, ములుగు మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు, ములుగు టౌన్ అధ్యక్షులు ఇమ్మడి రాకేష్ యాదవ్, బీజేవైఎం టౌన్ అధ్యక్షులు లవడ్యా నవీన్ నాయక్, వెంకటాపూర్ బీజేవైఎం మండల అధ్యక్షులు సోనాసింగ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ముసాయిదా ఓటరు జాబితాలో పేరు చేరని అర్హులకు మరో అవకాశం

నిర్దేశిత ప్రకటనతో ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాలి నవంబర్ 21 నాటికి ప్రక్రియ పూర్తి చేయాలి

ఇప్పటికే ఫారం--6 సమర్పించిన వారు మళ్లీ దరఖాస్తు చేయనవసరం లేదు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు





ములుగు ప్రతినిధి, నవంబర్ 07(జనంసాక్షి). తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు, ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు చేరని అర్హులైన ఓటర్లకు తమ పేర్లను తుది ఓటరు జాబితాలో చేర్చుకునేందుకు మరో అవకాశం కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. శనివారం, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో సర్ -2026 ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ, ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయడం, గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన ఓటర్ల వివరాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా మరో ఏడు రాష్ట్రాల్లో ూ×=--2026 ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణం, తదితర కారణాలతో ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 109--ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో మొత్తం 27,842 మంది ఓటర్లను ఏఎస్‌డీడీ కేటగిరీ కింద గుర్తించినట్లు తెలిపారు. వీరిలో మరణించిన వారిగా 8,354 మంది, శాశ్వతంగా నివాసం మారిన వారిగా 14,207 మంది, డూప్లికేట్‌గా 4,015 మంది, ఆచూకీ లభించని వారిగా 1,219 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. గతంలో ఎన్యూమరేషన్ ఫారాలు జారీ అయినప్పటికీ, అవి తిరిగి అందక గైర్హాజరు, నివాసం మార్పు, మరణం, డూప్లికేట్ (ఏఎస్‌డీడీ)గా గుర్తించడం వల్ల ముసాయిదా జాబితాలో పేర్లు చేరని అర్హులైన ఓటర్లకు ఈ అవకాశం వర్తిస్తుందని తెలిపారు. సంబంధిత ఓటర్లు తమ ప్రస్తుత సాధారణ నివాస ప్రాంతానికి చెందిన ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్‌వో), సహాయ ఎన్నికల నమోదు అధికారి (ఏఈఆర్‌వో)లను సంప్రదించాలని సూచించారు. నివాసం మారకుండా అదే ప్రాంతంలో ఉంటున్న సంబంధిత ఓటర్లు పూర్తిచేసిన ఎన్యూమరేషన్ ఫారంతో పాటు, గతంలో ఫారం సమర్పించలేకపోవడానికి గల కారణాలను అనుబంధం--బీలో పేర్కొని సమర్పించాలని తెలిపారు. ఈ పత్రాలను సంబంధిత ఈఆర్‌వో, ఏఈఆర్‌వో లేదా బీఎల్‌వోకు స్వయంగా లేదా కుటుంబ సభ్యుల ద్వారా అందించవచ్చని పేర్కొన్నారు. ఈసీఐనెట్ ద్వారా ఈ--సంతకంతో ఆన్‌లైన్‌లో సమర్పించే సదుపాయాన్ని కూడా కల్పించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే మరో ప్రాంతానికి నివాసం మారి, ఈ ప్రత్యేక అవకాశం పరిధిలోకి వచ్చే ఓటర్లు ఫారం--8 సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఎన్యూమరేషన్ ఫారంతో పాటు అనుబంధం--సీలో పాత, కొత్త చిరునామాలు, కొత్త నియోజకవర్గ వివరాలను నమోదు చేసి, నివాస ధృవీకరణ పత్రంతో ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతానికి సంబంధించిన ఈఆర్‌వో లేదా ఏఈఆర్‌వోకు సమర్పించాలని సూచించారు. అవసరమైన సహాయం కోసం కొత్త నివాస ప్రాంతంలోని బీఎల్‌వోను సంప్రదించవచ్చని తెలిపారు. చిరునామా ధృవీకరణ పత్రాలు లేని నిరాశ్రయులకు బీఎల్‌వో క్షేత్రస్థాయి పరిశీలన నివేదికను నివాస రుజువుగా పరిగణిస్తారని పేర్కొన్నారు. సంబంధిత ఓటర్లు తమ పాత ఓటరు గుర్తింపు కార్డు సంఖ్యను ఉపయోగించి భారత ఎన్నికల సంఘం వెబ్‌సైట్ లేదా ఈసీఐనెట్ యాప్ ద్వారా ఎన్యూమరేషన్ ఫారాన్ని పొందవచ్చని తెలిపారు. ఇప్పటికే ఎస్ఐఆర్ ప్రక్రియలో కొత్త ఓటరు నమోదుకు ఫారం--6 సమర్పించిన వారు తిరిగి ఎన్యూమరేషన్ ఫారం, అనుబంధ ప్రకటన సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.సంబంధిత ఓటర్ల జాబితాలను పేరు చేరకపోవడానికి గల కారణాలతో సహా పోలింగ్ కేంద్రాలు, పంచాయతీ కార్యాలయాలు, సంబంధిత ఇతర కార్యాలయాల్లో మళ్లీ ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. ఈ జాబితాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వెబ్‌సైట్‌లోనూ అందుబాటులో ఉంచాలని ఆదేశాల్లో పేర్కొన్నట్లు తెలిపారు. బీఎల్‌వోలు రాజకీయ పార్టీల బూత్‌స్థాయి ఏజెంట్ల సహకారంతో ఇంటింటికీ వెళ్లి సంబంధిత ఓటర్లను సంప్రదించి, ఫారాలు అందజేయడంతో పాటు వాటిని సమర్పించే విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. అందుబాటులో ఉన్న సంప్రదింపు వివరాల ఆధారంగా వాట్సాప్, ఈమెయిల్, ఎస్ఎంఎస్ తదితర మార్గాల ద్వారా కూడా ఫారాలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అందిన దరఖాస్తులపై అర్హత, సాధారణ నివాసం తదితర వివరాలను నిబంధనల మేరకు పరిశీలించి, ఆమోదించిన పేర్లను తుది ఓటరు జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఆమోదం పొందిన ఓటర్లకు గతంలో కేటాయించిన ఓటరు గుర్తింపు కార్డు సంఖ్యనే తిరిగి కేటాయిస్తారని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను నవంబర్ 21 నాటికి అన్ని విధాలా పూర్తి చేసి, వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పేర్లను తుది ఓటరు జాబితాలో చేర్చుకునేందుకు అవసరమైన పత్రాలను సకాలంలో సమర్పించాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అగ్రి స్టాక్‌ను సమర్థవంతంగా అమలు చేయాలి- కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): వ్యవసాయ రంగంలో డిజిటల్ సాంకేతికతను వినియోగించి రైతులకు ప్రభుత్వ సేవలను వేగంగా, పారదర్శకంగా అందించేందుకు అగ్రి స్టాక్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీలో జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశంలో అగ్రి స్టాక్ ప్రాజెక్టుపై సమీక్షించారు. ప్రతి రైతుకు ఫార్మర్ ఐడీ కేటాయించి భూ రికార్డులు, పంటల వివరాలు, పథకాల లబ్ధిని అనుసంధానం చేస్తారని, దీంతో అర్హుల గుర్తింపు, మధ్యవర్తుల ప్రమేయం తగ్గింపు సులభమవుతుందని వివరించారు. అగ్రి స్టాక్‌లో రైతు రిజిస్ట్రీ, పంట సాగు రిజిస్ట్రీ, జియో-రిఫరెన్స్ మ్యాప్ రిజిస్ట్రీ అనే మూడు ప్రధాన రిజిస్ట్రీలు ఉంటాయని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 72.26 శాతం ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తయిందని, మిగిలిన వాటిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,



వ్యవసాయ అధికారి బాబూరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు సకాలంలో పూర్తి చేయాలి

ఇందిరమ్మ ఇళ్ల పథకంపై సమీక్ష సమావేశం



వరంగల్ ప్రతినిధి, నవంబర్ 7 (జనం సాక్షి): ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి విడతలో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి కోరారు. శనివారం వరంగల్ కలెక్టరేట్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద చేపట్టిన పనుల పురోగతి, నిర్మాణాల ప్రస్తుత స్థితిగతులు, లబ్ధిదారులకు కల్పిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలపై సమీక్షించారు.పనులను వేగవంతం చేసి, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ఫలాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ విష్ణువర్ధన్ రెడ్డి, డీఆర్డీఓ నాగపద్మజ, ఏపీడీ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం - 2026

రాష్ట్ర స్థాయి పురస్కారాలకై దరఖాస్తుల ఆహ్వానం

ములుగు ప్రతినిధి, నవంబర్ 07(జనంసాక్షి). ప్రతీ సంవత్సరం డిసెంబర్ 3వ తేదీన నిర్వహించే "అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం" పురస్కరించుకుని, దివ్యాంగుల సాధికారత మరియు వారి సంక్షేమం కోసం విశేష సేవలందించిన వ్యక్తులు మరియు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన "రాష్ట్ర స్థాయి పురస్కారాలు" (స్టేట్ అవార్డ్స్ - 2026) అందజేయనున్నట్లు ములుగు జిల్లా సంక్షేమ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగుల హక్కుల పరిరక్షణ, పునరావాసం, విద్య, ఉపాధి, క్రీడలు, సాంస్కృతిక మరియు సామాజిక సేవా రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన దివ్యాంగులు (వ్యక్తిగత విభాగం), అలాగే వారి సాధికారతకు కృషి చేసిన స్వచ్ఛంద సంస్థలు/సేవా సంస్థలు (సంస్థాగత విభాగం) ఈ పురస్కారాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

ముఖ్య వివరాలు:

అర్హతలు ఉ మార్గదర్శకాలు: దరఖాస్తు ఫారమ్, అవసరమైన నిబంధనలు మరియు మార్గదర్శకాలు శాఖ అధికారిక వెబ్‌సైట్ నందు అందుబాటులో ఉన్నాయి.దరఖాస్తు సమర్పణకు చివరి తేదీ: పూర్తి చేసిన దరఖాస్తులను తగిన ఆధారాలు/పత్రాలతో జతచేసి 18-11-2026 లోపు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, ములుగు నందు సమర్పించవలెను. కావున ములుగు జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు, సేవా సంస్థలు మరియు వ్యక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని నిర్ణీత గడువులోగా తమ నామినేషన్లను సమర్పించాలని కోరడమైనది.

సమయస్ఫూర్తితో స్పందించి నిండు ప్రాణాన్ని కాపాడిన బ్లూకోల్ట్ సిబ్బంది

నగదు రివార్డులతో అభినందించిన వరంగల్ సీపీ ఎన్. శ్వేత, ఐపీఎస్



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (జనం సాక్షి) :హనుమకొండ కేయూ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండ్ల సింగారం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెంది, శుక్రవారం నాడు సాయంత్రం తన ఇంట్లోవాళ్లకి చెప్పకుండా బయటకు వెళ్లిపోయి, చాలా సమయం గడిచినా ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళనకు గురైన అతని భార్య డయల్ 112 ద్వారా పోలీసులకు సమాచారం అందించింది.వెంటనే స్పందించిన కేయూ పోలీస్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఎస్సై శ్రావణి లు బ్లూకోల్ట్ సిబ్బంది వీరాస్వామి, తరుణ్ కుమార్‌లను అప్రమత్తం చేశారు. దీంతో బ్లూకోల్ట్ సిబ్బంది సదరు వ్యక్తి మొబైల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా చింతగట్టు గ్రామ శివారులోని రైల్వే ట్రాక్ ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు. తక్షణమే అక్కడికి చేరుకుని, రైల్వే ట్రాక్‌పై నిలబడి, ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్న వ్యక్తిని గుర్తించి, అప్రమత్తంగా వ్యవహరించి ప్రాణాపాయం నుంచి కాపాడారు. అనంతరం అతడిని తన కుటుంబ సభ్యులకు అప్పగించగా వారు పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమయస్ఫూర్తితో స్పందించి విలువైన ప్రాణాన్ని కాపాడిన బ్లూకోల్ట్ సిబ్బంది వీరాస్వామి, తరుణ్ కుమార్‌లను పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ అభినందించి, నగదు రివార్డులు అందజేశారు.ప్రజల ప్రాణాలు, భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ విధి నిర్వహణలో అంకితభావం, బాధ్యతాయుతంగా పనిచేసే పోలీస్ సిబ్బందిని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత, అదనపు డీసీపీ (పరిపాలన) రాయల ప్రభాకర్ రావు, కేయూ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ లు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో పేరు నమోదుకు మరో అవకాశం

అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి తహసీల్దార్ కె. రవికుమార్



మల్హర్ నవంబర్ 07(జనం సాక్షి) ఓటరు జాబితాలో పేరు నమోదు కాని అర్హులైన వారికి ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని మల్హర్ తహసీల్దార్ కె. రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 21 వరకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించవచ్చని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు..

నిషేధిత గుడుంబా సరఫరా చేస్తున్న వారిపై కేసు నమోదు



గోవిందరావుపేట: నవంబర్07(జనం సాక్షి) మండలంలో శనివారం ఉదయం ఎక్సైజ్ శాఖ అధికారులు పెట్రోలింగ్ చేస్తున్న సమయాన ఇద్దరు వ్యక్తులు మాన్యాతాండ వాస్తవ్యులు గోవిందారావుపేట మీదుగా చెల్వాయి కి నిషేధిత నాటుసార (గుడుంబా) సరఫరా చేస్తున్న వ్యక్తులను ఎక్సైజ్ అధికారులకు పట్టుబడ్డారు.ఇందులో ఒక ద్విచక్ర వాహనం, 25 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగింది. పెట్రోలింగ్ లో ట్రైని ఎస్సై టి. లక్ష్మణ్ రావు హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ సిబ్బంది నరేష్, రాజ్ కుమార్, బీర్బల్, రాజు. చంద్రయ్య పాల్గొన్నారు.

బిసిలకు విద్యా, ఉద్యోగ రాజకీయాల్లో ప్రాతినిధ్యం కల్పించాలి

వాడబలిజ రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్



నూగూర్ వెంకటాపురం నవంబర్ 7(జనం సాక్షి):- బీసీ సంఘాల ఆత్మగౌరవ భవనాలకు. 88. 50 కోట్ల నిధులు మంజూరు చేయడం అభినందనీయమని, వాడ బలిజ సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి కృతజ్ఞతలు తెలియజేసారు.ఆత్మగౌరవ భవనాలతో పాటు బీసీలకు విద్య ఉద్యోగ అవకాశాలు రాజకీయ రంగంలో బీసీలకు అవకాశాలు కల్పిస్తూ బీసీలను గుర్తించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని అయన అన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా 90% సబ్సిడీ రుణాలు మంజూరు చేసి తెలంగాణ రాష్ట్రంలో వెనకబడి ఉన్నటువంటి బీసీ కులాలను అన్ని విధాల ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో బీసీలు అధిక సంఖ్యలో ఉన్నందున బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు .

వాకర్స్ అసోసియేషన్

అభివృద్ధికి కృషిచేస్తా అధ్యక్షులు తక్కళ్లపల్లి తిరుపతి

ఆత్మకూర్‌లో వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



ఆత్మకూర్, నవంబర్ 7 (జనం సాక్షి): ఆత్మకూర్ మండల కేంద్రంలో ఆత్మకూర్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడిగా తక్కళ్లపల్లి తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా గంట రాహుల్ రెడ్డి, కోశాధికారిగా బయ్య రంజిత్ కుమార్, ఉపాధ్యక్షుడిగా వీర్ల విద్యాసాగర్,జానీవాకర్ గా వడ్డేపల్లి వేణు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులతో పాటు కార్యవర్గ సభ్యుల చేత ఉమ్మడి వరంగల్ జిల్లా వాకర్స్ అసోసియేషన్ గవర్నర్ పుల్లూరి శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తక్కళ్లపల్లి తిరుపతి మాట్లాడుతూ వాకర్స్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజల్లో నడక ద్వారా ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేస్తానని పేర్కొన్నారు. సభ్యులందరినీ కలుపుకొని సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నూతన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విలేకరులు సభ్యులు పాల్గొన్నారు.

తుడుం దెబ్బ ములుగు జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీగా తురస చంటి నియామకం



నూగూర్ వెంకటాపురం నవంబర్ 7(జనం సాక్షి):- ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ములుగు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా తుర్స చంటి దొర నియమితులయ్యారు. నవంబర్ 6న శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని ఆదివాసీ గిరిజన భవన్‌లో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా సన్నాహక సమావేశంలో ఈ నియామకాన్ని ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు నల్లబోయిన లక్ష్మణ్ దొర ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షుడు పోడెం బాబు, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఈసం సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులిశె బాలకృష్ణ, ఏఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్నిబెల్లి గణేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.డిసెంబర్ 9న హైదరాబాద్‌లో లక్ష విల్లంబులతో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేసే అంశంపై నాయకులు సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. గ్రామస్థాయి కార్యకర్తగా సంఘంలో తన ప్రస్థానాన్ని ప్రారంభించిన తుర్స చంటి దొర, అనంతరం వెంకటాపురం మండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. గత రెండేళ్లుగా ఆదివాసీ సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం నిర్వహించిన పలు ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. సంఘంలో ఆయన అందించిన సేవలను గుర్తించిన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ జిల్లా స్థాయిలో ఆర్గనైజింగ్ సెక్రటరీ బాధ్యతలు అప్పగించినట్లు సమావేశంలో ప్రకటించారు.తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తుర్స చంటి దొర తెలిపారు.తన నియామకంపై తుర్స చంటి దొర స్పందిస్తూ.. రాష్ట్ర అధ్యక్షుడు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తానని అన్నారు . ఆదివాసీ హక్కులు, చట్టాల పరిరక్షణ కోసం నిష్పక్షపాతంగా, నిర్భయంగా నిరంతరం పోరాడతానని పేర్కొన్నారు. కొమరం భీమ్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని తుడుం దెబ్బ సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ఆదివాసీల హక్కులు, పరిరక్షణ కోసం కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు. తుర్స చంటి దొర నియామకంపై ఆదివాసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్ జిల్లాలకు చెందిన కమిటీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామాలలో నెలకొన్న దీపావళి సందడి

గ్రామాలకు తరలివస్తున్న ప్రజలు

గోవిందరావుపేట: నవంబర్07 (జనం సాక్షి) దీపావళి పర్వదినాన్ని జరుపుకోవడం కోసం ఎక్కడెక్కడో నివసిస్తున్న ప్రజలు గ్రామాలకు చేరుకోగా పండగ వాతావరణం మండలంలో నెలగొన్నది. పండగ పురస్కరించుకొని గ్రామాలలో ఉన్న వారి గృహాలలో పూజా కార్యక్రమం చేసుకోవడం కోసం ప్రజలు సన్నద్ధమైనారు.ఆదివారం, సోమవారం రెండు రోజులు దీపావళి పండగ ఉండగా పండగ సమయంలో కొంతమంది ప్రజలు నోములు చేసుకొనుండగా ప్రజలు పూజా సామాగ్రి,దీపాలు,బంతిపూల కోసం పసర గ్రామంలో ప్రజలు బారులు తీరినారు. దీపావళి పర్వదినాన చిన్నలు,పెద్దలు అందరూ క్రాకర్స్ పేల్చి సంబరాలు జరుపుకోవడానికి ఎంతో ఉత్సాహంగా క్రాకర్స్ ను మార్కెట్లో ఖరీదు చేసుకున్నారు. ప్రతి ఏటా వచ్చే దీపావళి పండగ ప్రజలందరూ కలిసి వారి గ్రామాలలో వారి ఇంటి యందు కులమత బేధాలు,చిన్న పెద్ద, తారతమ్యాలు లేకుండా ఎంతో ఉత్సాహంగా,ఉల్లాసంగా పండుగను జరుపుకుంటారు.

ఎల్ నినోపై విద్యార్థుల అవగాహన ర్యాలీ



ఖానాపూర్ రూరల్ 7 నవంబర్ (జనం సాక్షి): పట్టణంలోని విద్యానగర్ ధ్రువ హైస్కూల్ ఆధ్వర్యంలో ఎల్ నినో, వాతావరణ మార్పులపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రదర్శన ద్వారా ఎల్ నినో ప్రభావాలను వివరించారు. కరువు, అధిక ఉష్ణోగ్రతలు, భారీ వర్షాలు, వరదలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నీటిని సంరక్షించాలని, మొక్కలు నాటాలని, వాతావరణ మార్పులపై అవగాహన పెంచుకోవాలని సందేశమిచ్చారు. కరస్పాండెంట్ విష్ణు శివ, ప్రిన్సిపల్ ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి విద్యాకోర్సులలో శిక్షణ



శ్రీరాంపూర్(జనంసాక్షి):సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి విద్యాకోర్సులలో శిక్షణ పొందేందుకు ఆసక్తి కలిగిన సింగరేణి ఉద్యోగుల కుటుంబ సభ్యులు,స్థానిక మహిళలలు దరఖాస్తులు చేసుకోవాలని ఏరియా సింగరేణి జీఎం మునిగంటి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.మహిళా సాధికారికతే లక్ష్యంగా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతీ యేటా వివిధ కోర్సులలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని, ఏరియాలోనూ ప్రతీ యేటా మహిళలు,యువతులకోసం ప్రత్యేకంగా టైలరింగ్,ఫ్యాషన్ డిజైనింగ్,మగ్గం వర్క్ ,బ్యూటీషీయన్ కోర్సులలో మూడు నెలల ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కనీసం 7వ తరగతి లేదా అంతకంటే ఎక్కువ విద్యార్హత కలిగిన అభ్యర్థులు నవంబర్ 23,2026 తేదీ లోపు జనరల్ మేనేజర్ కార్యాలయంలో ధరఖాస్తులు సమర్పించాలని,సింగరేణి సంస్థ కల్పిస్తోన్న ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని జిఎం కోరారు.

పెరుగుతున్న నిత్యావసర ధరలతో ఆటో డ్రైవర్ల జీవితాలు ఆగం



బెల్లంపల్లి, నవంబర్ 7, (జనంసాక్షి) రాష్ట్రంలో బియ్యం, వంట నూనె వంటి నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు కావడంతో ఆటో డ్రైవర్ల ఉపాధి తీవ్రంగా దెబ్బతిందని, ఇప్పుడు పెరుగుతున్న ధరలు ఆటో డ్రైవర్ల కుటుంబాలపై మరింత భారంగా మారాయని బెల్లంపల్లి ఆటో యూనియన్ అధ్యక్షుడు కట్ట రామ్ కుమార్ అన్నారు. ఆటో డ్రైవర్లు, రోజువారీ కూలీలు, సామాన్య ప్రజలు ఒక కిలో బియ్యం, వంట నూనె వంటి అవసరమైన వస్తువులను అధిక ధరలకు కొనుగోలు చేయడం చాలా కష్టంగా మారిందన్నారు. ఆటో చార్జీల పెంపు విషయంలో ప్రభుత్వం ఎన్నో ఆలోచనలు చేస్తుంది అదే మరి నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల విషయంలో అదే ఆలోచన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ఆటో డ్రైవర్లు, సామాన్య కుటుంబాలకు 30 కిలోల నాణ్యమైన బియ్యం అందుబాటు ధరలో అందించాలని అన్నారు. ప్రీడమ్ వంటనూనె ప్యాకెట్‌ను 80 రూపాయలకే అందించే ప్రత్యేక పథకాన్ని అమలు చేయాలన్నారు. పెరుగుతున్న ధరలను నియంత్రించి సామాన్య ప్రజలపై ఆర్థిక భారం తగ్గించాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో డ్రైవర్లు, కార్మికులు, సామాన్య ప్రజలకు న్యాయం చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

బోగి సందర్భంగా కోలల విన్యాసం



బెల్లంపల్లి, నవంబర్ 07 (జనం సాక్షి) :- దీపావళి ముందు రోజు బోగి పండగను బెల్లంపల్లి నియోజకవర్గంలోని పల్లెల్లో ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే పెద్ద కర్రకు కట్టెపుల్లల మోపు కట్టి నిప్పంటించి "కోలరే కోలా" అంటూ లయబద్ధంగా పాటలు పాడారు. కోలల కింద చిన్నారులను కూర్చోబెట్టి గాలి ధూళి సోకకుండా ఉండాలని ప్రార్థించారు. పితృదేవతలకు వెలుగు చూపడం, ఇంట్లో దరిద్రం, చీడపీడలు పోవాలని కోరుకుంటూ పిల్లలు, పెద్దలు కలిసి సంబరాలు జరుపుకున్నారు.

సులభ్ కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేయాలి



రామకృష్ణాపూర్, నవంబర్ 07(జనంసాక్షి): సులభ్ కార్మికుల హక్కులు, సౌకర్యాల సాధన కోసం మిలిటెంట్ పోరాటాలు నిర్వహించాలని సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి. బ్రహ్మానందం పిలుపునిచ్చారు. శనివారం రామకృష్ణాపూర్‌లోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో నిర్వహించిన సులభ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో దశాబ్దాలుగా 200 మందికి పైగా సఫాయి కార్మికులు సులభ్ సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్నారని, వారికి చట్టబద్ధంగా అందాల్సిన ఈఎస్ఐ, ఈపీఎఫ్, బోనస్, పెరిగిన వేతనాలు కల్పించడం లేదని ఆరోపించారు. గత 35 నెలలుగా పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను కూడా చెల్లించడం లేదన్నారు. విధుల్లో భాగంగా ఫినాయిల్, యాసిడ్, బ్లీచింగ్ పౌడర్ వంటి రసాయనాలను వినియోగించడం వల్ల కార్మికులు కంటి, ఊపిరితిత్తులు, శ్వాసకోశ సంబంధిత వ్యాధుల బారినపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు సింగరేణి ఆసుపత్రుల్లో వైద్య సౌకర్యాలు కల్పించాలని, ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సులభ్ సంస్థ అక్రమాలపై సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకుని కార్మికులకు న్యాయంగా దక్కాల్సిన హక్కులు, సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు గజ్జి మల్లేష్, ముత్యాల వెంకటేష్, కొండపల్లి శివ, ఎలుకపల్లి నరసయ్య, సంపంగి అప్పారావు, మీసాల సత్యం, చునార్‌కార్ శేఖర్, ఉమ, కమల, జయ, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి హనుమాన్ ఆలయంలో అల్పాహార ప్రసాద వితరణ



తాండూర్, 07(జనం సాక్షి) మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం తంగళ్లపల్లి గ్రామంలోని ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం ఉదయం అల్పాహార ప్రసాద వితరణ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి వారం క్రమం తప్పకుండా సాగే ఈ సేవా కార్యక్రమంలో భాగంగా, ఈ శనివారం నాటి ప్రసాద దాతలుగా గ్రామ నివాసి శ్రీ బోనగిరి విగ్నేష్ – జ్యోతి దంపతులు వ్యవహరించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ఆలయానికి విచ్చేసిన భక్తులకు దంపతుల చేతుల మీదుగా అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భక్తులకు నిరంతరం సేవలందిస్తున్న దాతలకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ ప్రసన్న ఆంజనేయస్వామి ఆశీస్సులు విగ్నేష్ – జ్యోతి దంపతులపై ఎల్లవేళలా ఉండాలని, వారు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆలయ కమిటీ భగవంతుని ప్రార్థించింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు మరియు గ్రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సులో భాగంగా బియ్యం ధరల నియంత్రణ

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



బెల్లంపల్లి, నవంబర్ 7, (జనంసాక్షి) ప్రజా శ్రేయస్సులో భాగంగా ప్రభుత్వం బియ్యం ధరల నియంత్రణ చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం బెల్లంపల్లి మండల కేంద్రంలోని బెల్లంపల్లి డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన బియ్యం అమ్మకాల అవుట్ లెట్ ను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, మండల తహసిల్దార్ కృష్ణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల ప్రస్తుతం మార్కెట్ లో నెలకొని ఉన్న పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు అందరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రభుత్వ నిర్ణీత ధరకే విక్రయాలు జరిగేలా రెవెన్యూ, పౌర సరఫరాల శాఖల అధికారులతో ఆకస్మిక తనిఖీల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, తనిఖీల కోసం వచ్చే బృందాలకు వ్యాపారులు, ట్రేడర్లు సహకరించాలన్నారు. 26 కిలోల బరువుతో కూడిన బిపిటి న్యూ రైస్ బ్యాగ్ ను 1 వేయి 326 రూపాయలు, పాత బియ్యంను 1 వేయి 612 రూపాయలు, హెచ్ఎంటి స్టీమ్ బియ్యం బస్తా 1 వేయి 872 రూపాయలు, జై శ్రీరామ్ పాత బియ్యం 2 వేల 28 రూపాయల చొప్పున అవుట్ లెట్ ద్వారా నిబంధనల ప్రకారం విక్రయాలు జరుపాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చెరువుకట్ట చదును చేయించిన సర్పంచ్



నెన్నెల, నవంబర్ 7 (జనం సాక్షి) నెన్నెల: మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని పెద్ద చెరువు కట్టపై శనివారం సర్పంచ్ జాడి రాజ్‌కుమార్ ట్రాక్టర్ సహాయంతో చదును పనులు చేపట్టించారు. వరి కోతలు ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం రాకపోకలు సాగించేందుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రయాణం సురక్షితంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ పనులు చేయించినట్లు తెలిపారు. పండుగ వేడుకల సందర్భంగా సమీప గ్రామాల ప్రజలు సైతం ఈ చెరువుకట్ట మీదుగా రాకపోకలు సాగిస్తారని, వారికి కూడా ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని, ప్రజల క్షేమమే తన లక్ష్యమని సర్పంచ్ రాజ్‌కుమార్ తెలిపారు. రైతుల శ్రేయస్సు కోసం సాధ్యమైనంత వరకు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, వార్డు సభ్యులు కస్తూరి పొచ్చన్న, రచపల్లి స్వప్న స్వామి, నాయకులు ఆకుదరి రాము, పంచాయతీ కార్మికుడు నీలం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

విజయ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు



నిర్మల్ రూరల్,నవంబర్ 07,(జనంసాక్షి) నిర్మల్‌లోని విజయ ఉన్నత పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, దీపాలతో పాఠశాలను అందంగా అలంకరించారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మంచిరాల నాగభూషణం, ప్రిన్సిపాల్ సామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో జ్ఞానజ్యోతులు వెలిగించాలని, విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, మంచి సంస్కారాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎగ్జిక్యూటివ్ మెంబర్ సీరం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంటలపై సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి



పెంచికల్ పేట నవంబర్ 7,(జనంసాక్షి) మండలంలోని గోంట్లపేట, బొంబాయి గూడా, గ్రామాల్లోని రైతులు వేసిన, మిర్చి, కంది పంటలను శనివారం రోజున ఏ. ఓ. రామకృష్ణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు తగు సూచనలను ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా, కంది పూతదశలో ఉన్నందున, శనగ ఆకుపచ్చ పురుగు ఆశించే అవకాశం ఎక్కువగా ఉనందున దాని నివారణకు 1.5గ్రాముల ఏసిపేట్ లేదా 2 ఎఫ్ క్వినాల్ ఫాస్, మందును లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని, వేప కషాయాన్ని పిచికారీ చేయడం వల్ల మంచి ఫలితాలు ఆశించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.

మిరప పంటలో తీసుకునే జాగ్రత్తలు: మిరప పంటకు పొగాకు లద్దెపురుగు, ఆశించే అవకాశం ఉనందున 1.25.మీ. లీటర్ నోవాల్యూరాన్, మందులను లీటరు నీటిలో కలిపి పిచికారీ చెయ్యలని, మిరప లో నల్ల ముడత, నివారణకు 0.4గ్రాముల, ఎ మమేక్సిన్ బెంజ్యోపేట్ లేదా 1.5గ్రాముల డైపన్ దయురాన్, 1.5 స్ప్రై రో మేసిఫేన్, లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలని రైతులకు చూసించారు. పంటల సాగు విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న, వ్యవసాయ శాఖ వారిని సంప్రదించాలని కోరారు.

కంజర్ గ్రామ భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలి

మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



లక్ష్మణచందా, నవంబర్ 7 (జనం సాక్షి): లక్ష్మణచందా మండలంలోని కంజర్ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించి ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. శనివారం లక్ష్మణచందా తహసీల్దార్ కార్యాలయంలో కంజర్ గ్రామ భూ సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల సంఖ్య, వాటి పరిష్కారానికి ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, పెండింగ్‌లో ఉన్న సమస్యల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును ప్రత్యేకంగా పరిశీలించి, సమస్య స్వరూపాన్ని గుర్తించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దరఖాస్తులకు సంబంధించిన పూర్తి వివరాలను స్పష్టంగా నమోదు చేసి, రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం చేయొద్దు

మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు సమర్పించే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపాలన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను అవసరమైన మేరకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం మండలంలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. రీ సర్వే పనులను వేగవంతం చేసి నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట మాధవరావు, ఆర్డీవో దేవీదాస్, తహసీల్దార్ సరిత, ఎంపీడీవో వనజ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఎస్ఎఫ్ జవాన్ కుటుంబానికి పరామర్శ

వీర జవాన్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి: మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు



బజార్హత్నూర్/ఇచ్చోడ (జనం సాక్షి):- ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ మండలం జామిడి గ్రామానికి చెందిన జాదవ్ ప్రతాప్ కుమారుడు బీఎస్ఎఫ్ జవాన్ జాదవ్ సాయికుమార్ మూడు రోజుల క్రితం సీతాగొంది సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, బోథ్ మాజీ ఎమ్మెల్యే శ్రీ రాథోడ్ బాపురావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఆయన శనివారం జామిడి గ్రామంలోని సాయికుమార్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తూ దేశ రక్షణలో భాగస్వామిగా ఉన్న బీఎస్ఎఫ్ జవాన్ అకాల మరణం బాధాకరమని పేర్కొన్నారు. దేశ సేవకు అంకితమైన యువ జవాన్‌ను కోల్పోవడం కుటుంబానికి తీరని లోటని, ఆయన మృతి గ్రామానికి, ప్రాంతానికి తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని అన్నారు. ఇలాంటి కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, మనోధైర్యాన్ని కోల్పోవద్దని సూచించారు. సాయికుమార్ మృతి పట్ల ఆయన సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, స్థానికులు కూడా మృతుడి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇళ్లలో దీపాల వెలుగులు

లబ్ధిదారుల ఇళ్లలో పండుగ సందడి





రెబ్బెన,నవంబర్07(జనంసాక్షి): కొమరం భీమ్ రెబ్బెన రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు రెబ్బెన మండలం సింగిల్‌గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు అజ్మెరా స్వప్న--సాయికుమార్ దంపతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి ఆవరణలో దీపాలు వెలిగించి, టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. సొంతింటి కల నెరవేరిన సందర్భంగా లబ్ధిదారుల దంపతులను కాంగ్రెస్ నాయకులు శాలువాలతో సన్మానించారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ సభ్యులు లావుడ్య రమేష్, మాజీ జడ్పీటీసీ దుర్గం సోమయ్య, మోడెం సుదర్శన్ గౌడ్, దుర్గం దేవాజీ, వనమాల మురళీ, మోడెం రాజేంద్ర ప్రసాద్ గౌడ్, దుర్గం అన్నాజీ తదితర కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బాలికల సాంఘిక సంక్షేమ పాఠశాలకు సందర్శించిన తహసిల్దార్



సారంగాపూర్, నవంబర్ 7 (జనం సాక్షి) సారంగాపూర్ మండలంలోని జాం గ్రామంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని సారంగాపూర్ తహసీల్దార్ బి విజయ్ కాంత్ రావ్ సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని బాలికలతో నేరుగా మాట్లాడి వారికి అందిస్తున్న భోజనం నాణ్యత, ఆహార మెనూ, తాగునీటి సౌకర్యం, పారిశుధ్యం, వసతి గృహంలో కల్పిస్తున్న మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలు, వారి సమస్యలు, ఇబ్బందుల గురించి తెలుసుకుని, వసతి గృహంలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. బాలికలకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ ప్రిన్సిపాల్ శోభ , ఆర్ఐ వెంకట నర్సయ్య, జిపిఓ రమేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుడిపేటలో రోడ్డు ప్రమాదం

బైకును ఢీకొన్న లారీ ముగ్గురు మృతి



మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 7, జనంసాక్షి మంచిర్యాల జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేట పెట్రోల్ బంక్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ముగ్గురు యువకులలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా ఒకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ముగ్గురు యువకులు లారీని ఓవర్‌టేక్ చేసే క్రమంలో ప్రమాదానికి గురై దుర్మరణం పాలయ్యారు ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురిలో మృతి చెందిన ఇద్దరు శ్రీరాంపూర్‌కు చెందిన అఫ్రోజ్, సోహెల్‌గా గుర్తించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సిద్దు అనే యువకుడు మృతి చెందాడు.మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి మృతుల బంధువులు, కుటుంబ సభ్యుల రోదనలతో విషాదం నెలకొంది హాజీపూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు.

అర్హులైన పిల్లలందరికీ టీ కాలు అందించాలి

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా,, రాజేందర్



నిర్మల్ బ్యూరో నవంబర్ 07, (జనంసాక్షి) జిల్లాలోని ప్రతి అర్హులైన చిన్నారికి ప్రభుత్వ నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు అందించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు.ఈ రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వీబఓస్థఱ పరిధిలోని నీలాయిపేట గ్రామంలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్న తీరును, టీకాల రిజిస్టర్లను, లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా విస్తరణ మరియు మీడియా అధికారి బారె రవీందర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఫొటో గ్రాపర్ల కుటుంబాలను ఆదుకుంటాం

రాష్ట్ర అధ్యక్షుడు షేక్ హుస్సేన్



బెల్లంపల్లి, నవంబర్ 7, (జనంసాక్షి) చనిపోయిన ఫొటో గ్రాఫర్ల కుటుంబాలను ఆదుకుంటామని రాష్ట్ర ఫొటో, వీడియో గ్రాఫర్ల గ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు షేక్ హుస్సేన్ అన్నారు. శనివారం ఆయన పర్యటనలో భాగంగా బెల్లంపల్లి మండల అసోసియేషన్ సభ్యులను కలిశారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యులతో యూనియన్ అభివృద్ధి కొరకు, ప్రస్తుతం రాష్ట్రంలో ఏ ఫోటోగ్రాఫర్ చనిపోయిన మన యూనియన్ తరపున వారికి రెండు నుంచి నాలుగు లక్షల రూపాయలు అందిస్తున్న సందర్భాన్ని గుర్తు చేశారు. భవిష్యత్తులో యూనియన్ ఫోటోగ్రాఫర్స్ యొక్క మనుగడ, అభివృద్ధి కోసం తీసుకునే నిర్ణయాలను వివరించారు. ఇప్పుడు వచ్చే ఏఐ టెక్నాలజీని ఏవిధంగా వినియోగించుకోవాలో వివరించారు. యూనియన్ అభివృద్ధి కోసం అనేక సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కనుకయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్వాస తిరుపతి, జిల్లా కోశాధికారి ముక్కెర శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్న సుధాకర్, కుటుంబ భరోసా ఇంచార్జ్ నూనె సురేష్ , జిల్లా ఉపాధ్యక్షులు ఆకునూరి రాజ్ కుమార్, జిల్లా కార్యదర్శి రుకుం ప్రసాద్, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఆకుల వేణు, బెల్లంపల్లి మండల ప్రధాన కార్యదర్శి గజెల్లి రఘు, మందమరి అసోసియేషన్ కోశాధికారి బద్రి సతీష్, రొమాంటిక్ స్టూడియో సాయి, బెల్లంపల్లి యూనియన్ సభ్యులు ఫోకస్ ప్రేమ్, దుంద్ర మహేందర్, చిన్నా , మల్టీ వెంకటేష్ , త్రివి మోహన్, వెంకటేష్, నరేష్, రాము, సిద్దు, సాగర్, శివ ప్రసాద్, రమేష్, చక్రధర్, రాజు, ప్రశాంత్, ప్రదీప్, సంజీవ్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

కేయూ క్రికెట్ పోటీలకు బెల్లంపల్లి డిగ్రీ విద్యార్థులు



బెల్లంపల్లి, నవంబర్ 7, (జనంసాక్షి) కాకతీయ విశ్వవిద్యాలయంలో ఈనెల 10, 11, 12వ తేదీల్లో జరగనున్న విశ్వవిద్యాలయ స్థాయి క్రికెట్ పోటీలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు తరఫున బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఈనెల 5, 6వ తేదీలలో మంచిర్యాలలో జరిగిన సెలక్షన్లకు బెల్లంపల్లి కళాశాల నుంచి విద్యార్థులు హాజరవగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బిఏ మొదటి సంవత్సరం విద్యార్థులు శ్రీకాంత్ (వికెట్ కీపర్ ఉ బ్యాట్స్మన్), నిఖిల్ (బ్యాటింగ్ ఆల్ రౌండర్) ఎంపికయ్యారు. ఈ మేరకు వారిని శనివారం కళాశాలలో ప్రిన్సిపాల్ తో పాటు స్పోర్ట్స్ ఇన్చార్జి రఫిక్ మరియు బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు. విశ్వవిద్యాలయ స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వారికి కావలసిన అన్ని సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తెలిపారు.

భూపాలపల్లిని అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం..

మంజూరుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణ అభివృద్ధికి ఇప్పటికే అనేక నిధులు తీసుకొచ్చామని, భవిష్యత్తులోనూ నిధుల కొరత లేకుండా చూస్తామని స్పష్టం చేశారు. రహదారులు, మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, తాగునీరు తదితర రంగాల్లో పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్నారు. సింగరేణి సంస్థ సీఎస్ఆర్ నిధులను స్థానికంగానే ఖర్చు చేసి పట్టణ అభివృద్ధికి వినియోగించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటోందని తెలిపారు. పట్టణంలోని ప్రధాన జంక్షన్ల అభివృద్ధి కోసం రహదారుల విస్తరణ చేపడుతున్న నేపథ్యంలో ఉపాధి కోల్పోయే చిరు వ్యాపారులకు మరోచోట ప్రత్యామ్నాయంగా వ్యాపార స్థలాలు చూపిస్తామని హామీ ఇచ్చారు. రోడ్ల విస్తరణ పనులు నిబంధనలకు అనుగుణంగానే చేపడతామని స్పష్టం చేశారు. ప్రతి వార్డులో నెలకొన్న సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, కౌన్సిలర్లతో సమన్వయం చేసుకుని పరిష్కరించాలని సూచించారు. ఎల్నినో ప్రభావంతో వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. అవసరమైన బోర్లను లీజుకు తీసుకుని నీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని, వచ్చే జూలై వరకు తాగునీటి విషయంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటి నుంచే కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. సమావేశంలో పలువురు కౌన్సిలర్లు తమ తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, డీఎంహెచ్ఓ మధు సూదన్, కౌన్సిలర్లు కిషన్, హరీష్ రెడ్డి, సదానందం, రమాదేవి, పద్మారెడ్డి, రాజేశ్వరి, శ్రీనివాస్, అశోక్, సతీష్, యుగేందర్, అవినాష్ రెడ్డి, సుమాం జలి, రాధా, శారద, వెంకటేశ్వర్లు, మంజుల, శోభ, రాజు, సహదేవ్, అరుణ్ రావు, వెంకటేష్, శ్రీకాంత్, జ్యోతి, పూర్ణచందర్, రేణు క, రాజు నాయక్, ప్రభాకర్, శ్వేత, కమల పాల్గొన్నారు.



గుమ్మడిదొడ్డి విద్యార్థుల ప్రతిభ

వాజేడు నవంబర్ 7 (జనంసాక్షి) : ములుగు జిల్లా వాజేడు మండలంలోని వీఖూూ గుమ్మడిదొడ్డి పాఠశాల విద్యార్థులు 32వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతిని సాధించారు. అంతేకాకుండా జూనియర్ విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై పాఠశాలకు, మండలానికి గర్వకారణంగా నిలిచారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు వీ. హర్షవర్ధన్, వీ. జీవన్ తేజ రూపొందించిన గ్రే వాటర్ టు గ్రీన్ గార్డెన్ అనే సైన్స్ ప్రాజెక్ట్ న్యాయనిర్ణేతలను విశేషంగా ఆకట్టుకుంది. జవహర్‌నగర్‌లోని మోడల్ స్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులు ఈ ఘనత సాధించారు. గైడ్ టీచర్ ణ. నాగార్జున మార్గదర్శకత్వంలో విద్యార్థులు ప్రాజెక్టును రూపొందించి ప్రదర్శించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిప్రసాద్, ఎంఈవో వెంకటేశ్వర్లు వారిని, గైడ్ టీచర్‌ను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఇదే ప్రతిభను కనబరిచి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఎస్సీ సెల్ కమిటీ ఇన్చార్జిగా మడికొండ శ్రీను



ఆత్మకూర్ నవంబర్ 7 (జనం సాక్షి) : మహా బూబాద్ పార్లమెంటు ఏస్సి సెల్ కమిటీ ఇన్చార్జిగా నియమించిన టిపిసిసి ఏస్సి సెల్ రాష్ట్ర చైర్మన్, మానకొండూర్ శాసన సభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ కి, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, ధనసరి సీతక్క కి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ కి, పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి కి, టీపీసీసీ మాజీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య కి మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని శాసన సభ్యులందరికి ధన్యవాదాలు తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఎస్సీ సెల్ కమిటీల బలోపేతం కోసం కృషి చేస్తానని మడికొండ శ్రీను తెలియజేశారు.

అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి



నర్సంపేట, నవంబర్ 07 (జనం సాక్షి): బియ్యం బ్లాక్ మార్కెట్ విక్రయాలకు అడ్డుకట్ట వేసి, అధిక ధరలకు అమ్మకాలు సాగిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య శారదకు జిల్లా కన్స్యూమర్ ఫోరం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. జిల్లా కన్స్యూమర్ ఫోరం అధ్యక్షుడు గిరిగాని సుదర్శన్ గౌడ్, కన్వీనర్ ఎర్రబోయిన రాజశేఖర్ వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం బీపీటీ/కేఎన్ఎం రకం బియ్యం కిలో రూ.66, ఆర్ఎన్ఆర్ సోనా రూ.74, హెచ్ఎంటీ/జై శ్రీరామ్ రకం రూ.79 ఉండగా, కొందరు వ్యాపారులు కిలో రూ.80 నుంచి రూ.95 వరకు విక్రయిస్తున్నారని వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అధిక ధరల కారణంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అనుగుణంగా బియ్యం విక్రయించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అధిక ధరలకు అమ్మకాలు సాగించే వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ఆహార ధాన్యాల నిల్వలను దృష్టిలో ఉంచుకొని తెల్ల రేషన్ కార్డుదారులకు 20 కిలోలు, ఆధార్ కార్డుదారులకు 10 కిలోల బియ్యాన్ని కిలో రూ.38 చొప్పున అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ ఫోరం బాధ్యులు బెజ్జంకి ప్రభాకర్, నాగెల్లి సారంగం, బోయినీ వెంకటస్వామి. తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి మండల కేంద్రానికి నూతన కోర్టు మంజూరు

- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాన్నం ప్రభాకర్ గౌడ్ కు పాలాభిషేకం**



ఎల్కతుర్తి (జనంసాక్షి) : మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రివర్యులు పున్నం ప్రభాకర్ గౌడ్ కు మండల పార్టీ అధ్యక్షులు ఉప్పు శ్రీనివాస్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, పుల్లూరి శ్రీధర్ రావు సింగిల్ విండో అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్కతుర్తికి కోర్టు మంజూరు చేసిన విషయంపై మాట్లాడుతూ 56 పోస్టులకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల మండల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా కృతజ్ఞతా కార్యక్రమం నిర్వహించారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి గౌరవ శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేన రెడ్డి, పీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, సొసైటీ బ్యాంక్ మాజీ చైర్మన్ గోలి రాజేశ్వర్ రావు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పుల్లూరు శ్రీధర్ రావు వివిధ గ్రామాల సర్పంచులు శ్రీకాంత్ రెడ్డి, సృజన, రాజు యాదవ్, గోలిపల్లి సంపత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సొసైటీ బ్యాంక్ డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు,జిల్లా మండల నాయకులు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకురాలు శ్రీపతి లావణ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అంబాల జగన్ త దితరులు పాల్గొన్నారు.

పోరాట ఫలితమే సుమోటో కేసు

- **జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**



ములుగు ప్రతినిధి, నవంబర్ 07(జనంసాక్షి) : తెలంగాణలోని యునెస్కో గుర్తించిన రామప్ప ఆలయం మరియు రామప్ప సరస్సు సమీపంలో ప్రతిపాదిత బొగ్గు తవ్వకం ప్రాజెక్టుపై వ్యక్తమైన ఆందోళనలను జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) సుమోటోగా స్వీకరించింది. పర్యావరణ నిబంధనల పాటింపు, పర్యావరణ చట్టాల అమలుకు సంబంధించి ఈ విషయం గణనీయమైన సమస్యలను లేవనెత్తుతోందని ఎన్జీటీ పేర్కొంది. ఎన్జీటీ చైర్‌పర్సన్ జస్టిస్ ప్రకాష్ శ్రీవాస్తవ, నిపుణుల సభ్యుడు డాక్టర్ అఫ్రోజ్ అహ్మద్ లతో కూడిన ధర్మాసనం ఈ ప్రాజెక్టు ఆధారంగా ప్రాథమిక దరఖాస్తును నమోదు చేసింది. రామప్ప ప్రాంతంలో పర్యావరణాన్ని కాపాడుకునే లక్ష్యంతో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ పాండురంగారావు మరియు పర్యావరణ ప్రకృతి ప్రేమికులు రామప్ప గుడికి జరుగుతున్న ముప్పును వ్యతిరేకించడంతోపాటుగా, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ నాయకత్వాన ప్రెస్ మీట్ పెట్టి వారసత్వ సంపద అయిన రామప్పకు బొగ్గు బావిల వల్ల వచ్చే నష్టాన్ని స్థానిక నేతలైన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జీ గండ్ర వెంకటరమణారెడ్డి, స్థానిక నాయకులతో కలిసి హైదరాబాద్ భారత రాష్ట్ర సమితి పార్టీ(బిఆర్ఎస్) కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించి అనేక అంశాలను లేవనెత్తిన ఫలితంగా సుమోటోగా తీసుకున్నారన్నారు.

బస్టాండ్ లోపలికి బస్సులు రాక ప్రజలు, విద్యార్థుల ఇబ్బందులు



బెల్లంపల్లి, నవంబర్ 7, (జనంసాక్షి) : బెల్లంపల్లి పట్టణంలోని బస్టాండ్ లోపలికి బస్సులు రాక మూడు నెలలు గడుస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఎంసిపిఐయూ నాయకులు ఆరోపించారు. శనివారం వారు బస్టాండ్ ను సందర్శించారు. ఈసందర్భంగా ఎంసిపిఐయూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణం లోని బస్టాండ్ వద్ద గుంత ఏర్పడిందని గత మూడు నెలల నుండి బస్సులను లోపలికి వెళ్లకుండా ఆపారని ఆరోపించారు. బస్సులు లోపలికి వెళ్లకపోవడం వల్ల ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి మైనింగ్ అధికారులు వచ్చి పర్యవేక్షించినప్పటికీ ఇంతవరకు బస్టాండ్ ను పట్టించుకోకపోవడం ప్రజల పట్ల చిన్నచూపు చూడడమేనని భావిస్తున్నాం అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, మంచిర్యాల, ఆసిఫాబాద్ డిపో మేనేజర్లు, జిల్లా కలెక్టర్, బెల్లంపల్లి ఎమ్మెల్యే స్పందించి బస్సులు బస్టాండ్ లోపలికి బస్సులు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి తోగరి రాహుల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతు గర్జనను విజయవంతం చేయాలి



జాన్సన్ నాయక్ పిలుపు

ఖానాపూర్ నవంబర్ 9 (జనం సాక్షి) : ఈ నెల11న జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రైతు గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ పిలుపునిచ్చారు. శనివారం నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులతో ఆయన ప్రత్యేక సమాయత్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామం నుంచి సమన్వయంతో పనిచేస్తూ భారీ జనసమీకరణ చేయాలని, సభ విజయవంతంలో ప్రతి ఒక్కరూ క్రియాశీలక భాగస్వాములు కావాలని కోరారు.

కల్వర్టు బ్రిడ్జ్ వద్ద కౌన్సిలర్ శ్రమదానం

బెల్లంపల్లి, నవంబర్ 7, (జనంసాక్షి) : బెల్లంపల్లి పట్టణంలోని 3వ వార్డు రవీంద్ర నగర్ లో కల్వర్టు బ్రిడ్జ్ వద్ద రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కింద పడుతున్నారని ప్రజలు ఫోన్ చేసి తెలిపిన వెంటనే కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయ్ కుమార్ స్పందించారు. వెంటనే ట్రాక్టర్లతో మట్టి పోయించి, రవీంద్ర నగర్ ప్రజలను, ఆటో డ్రైవర్లను కలుపుకొని అందరం కలిసి శ్రమదానం చేపట్టారు. గత ప్రభుత్వంలో అంబేద్కర్ నగర్ చౌరస్తా నుండి రవీంద్ర నగర్ వరకు సిసి రోడ్డు, బ్రిడ్జి మంజూరు అయింది. టెండర్ అయి, కాంట్రాక్టర్ ను అలర్ట్ చేశారు కానీ కొంత రోడ్డు వేసి, బ్రిడ్జిని కట్టకుండా వదిలేశారు. ఈ బ్రిడ్జిని మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్, ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఆ కాంట్రాక్టర్ ను పిలిపించి బ్రిడ్జిని పూర్తి చేసి, ప్రజలకు రోడ్డు సౌకర్యాన్ని పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ బెడ్డల సౌజన్య కోరారు.

